


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 136 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కడప బుధవారం 21 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :136 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED :KADAPA WED 21 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Kadapa, Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur







# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 136 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : కడప | బుధవారం 21 జనవరి 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :136 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED :KADAPA | WED 21 JANUARY 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Kadapa, Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్‌ను మించిన గమ్యస్థానం లేదు

- దావోస్ లో చంద్రబాబు టీమ్ బిజీ బిజీ
- ఒక్కసారి ఏపీకి వచ్చి చూడాలని పారిశ్రామికవేత్తలకు పిలుపు
- కూటమి ప్రభుత్వ వ్యాపార వేగం కళ్లారా చూడాలని సూచన




**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌ను మించిన ఉత్తమ పెట్టుబడుల గమ్యస్థానం మరొ కటి లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పారిశ్రా మికవేత్తలు స్వయంగా ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలను, పెట్టుబడులకు ఉన్న సానుకూల వాతావరణాన్ని ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆయన ఆహ్వానిం చారు. రాష్ట్రంలో తాము పాటిస్తున్న 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాలను చూసిన తర్వాతే పెట్టుబడులపై నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.ప్రస్తుతం స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సమావేశాల్లో పాల్గొంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంగళవారం సీఐఐ నిర్వహించిన "ఇండియా ఎట్ ది సెంటర్: ది జాగ్రఫీ ఆఫ్ గ్రోత్ – ది ఆంధ్రప్రదేశ్ అడ్వాంటేజ్" అనే సెషన్‌లో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ కేవలం పెట్టుబడుల గమ్యస్థానం మాత్రమే కాదని,

- మిగతా 7లో...





## మీవల్లే పోలీసులపై నమ్మకం పెరిగింది..

**మహిళా కానిస్టేబుల్ జయశాంతికి మంత్రి అనిత అభినందనలు**

- విధి నిర్వహణలో చూపిన చొరవను ప్రత్యేకంగా అభినందించిన మంత్రి
- జయశాంతి చర్య పోలీసులపై ప్రజల నమ్మకాన్ని పెంచిందన్న అనిత
- త్వరలో కలుద్దామని కానిస్టేబుల్‌కు హామీ ఇచ్చిన హోంమంత్రి

**పెన్ పవర్ డెస్క్:**మహిళా కానిస్టేబుల్ జయశాంతిపై ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ప్రశంసలు కురిపించారు. ఆమెకు స్వయంగా ఫోన్ చేసి అభినందించారు. విధి నిర్వహణలో లేనప్పటికీ సమాజం పట్ల

- మిగతా 7లో...



## ఫ్రాన్స్ షాంపేన్ పై 200 శాతం పన్ను.. ట్రంప్ తాజా వార్నింగ్

- అమెరికా శాంతి మండలిలో చేరబోనన్న ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్
- తన ఆహ్వానాన్ని తిరస్కరించడంపై ట్రంప్ సీరియస్
- ఫ్రాన్స్ నుంచి అమెరికా దిగుమతి చేసుకునే షాంపేన్, వైన్ లపై భారీ సుంకాలు

- మిగతా 7లో...



## ఆ కంపెనీని కొనమంటారా, వద్దంటారా...

**ఎక్స్ యూజర్లను అభిప్రాయం అడిగిన ఎలాన్ మస్క్**

- ర్యాన్‌ఎయిర్ సీఈఓతో మాటల యుద్ధం తర్వాత మస్క్ సంచలన పోల్
- ఎయిర్‌లైన్స్‌ను కొనుగోలు చేయాలా అని ఎక్స్‌లో యూజర్ల అభిప్రాయ సేకరణ
- విమానాల్లో స్టార్‌లింక్ వైఫై ఏర్పాటుపై వివాదంతో మొదలైన గొడవ
- కొనుగోలుకు అనుకూలంగా 76 శాతానికి పైగా యూజర్ల ఓటు
- ఒకరినొకరు 'ఇడియట్' అంటూ దూషించుకున్న ఇద్దరు సీఈఓలు

- మిగతా 7లో...

## ఇకపై నితిన్ నబినే నా బాస్.. నేను కార్యకర్తను మాత్రమే

- బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నితిన్ నబిన్
- పార్టీ చరిత్రలో అత్యంత పిన్న వయస్కుడైన జాతీయ అధ్యక్షుడిగా గుర్తింపు
- నూతన అధ్యక్షుడిని అభినందించిన మోదీ, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్
- వికసిత భారత్ లక్ష్య సాధనలో నబిన్ నాయకత్వం కీలకమన్న ప్రధాని

- మిగతా 7లో...



## అసెంబ్లీ నుంచి అలిగి వెళ్లిపోయిన గవర్నర్..

**తమిళనాడులో మరో వివాదం**

- సీఎం స్టాలిన్ వర్సెస్ గవర్నర్ ఆర్.ఎన్.రవి
- అసెంబ్లీలో జాతీయ గీతం ఆలపించలేదని ఆరోపించిన గవర్నర్
- తాను కోరినా స్పీకర్ వినిపించుకోలేదని ఆగ్రహం



**పెన్ పవర్ డెస్క్:**తమిళనాడు అసెంబ్లీలో మరో వివాదం రేగింది. అసెంబ్లీ సమావేశాలను ప్రారంభించి ప్రసంగించాల్సిన గవర్నర్ మధ్యలోనే వెళ్లిపోయారు. సభలో జాతీయ గీతం పాడాలని కోరినా సభాపతి వినిపించుకోలేదని లోక్‌భవన్ వెల్లడించింది. దేశంలోని అన్ని శాసన సభలలో గవర్నర్ ప్రసంగానికి ముందు జాతీయ గీతాలాపన చేయడం సంప్రదాయంగా కొనసాగుతోందని, స్టాలిన్ సర్కారు మాత్రం ఈ సంప్రదాయాన్ని బ్రేక్ చేస్తోందని పేర్కొంది. దీనికి నిరసనగా గవర్నర్ ఆర్.ఎన్.రవి అసెంబ్లీ

- మిగతా 7లో...



## వైఎస్ వివేకా హత్య కేసు.. సుప్రీంకోర్టులో కీలక పరిణామం

- ఈ కేసులో తదుపరి దర్యాప్తు అవసరమా అని సీబీఐని ప్రశ్నించిన ధర్మాసనం
- ఎవరిని విచారించాలనుకుంటున్నారో చెప్పాలని ఆదేశం
- తదుపరి విచారణ ఫిబ్రవరి 5కి వాయిదా

**పెన్ పవర్ డెస్క్:**మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు లో సుప్రీంకోర్టులో కీలక పరిణామం చోటుచేసు కుంది. ఈ కేసులో తదుపరి దర్యాప్తు అవసరమా? అనే అంశంపై సీబీఐని సుప్రీంకోర్టు స్పష్టంగా ప్ర శ్నించింది. ఎవరిని కస్టడీలోకి తీసుకుని విచారించా లనుకుంటున్నారో, ఏయే అంశాలపై మరింత విచారణ అవసరమో వివరంగా తెలపాలని ధర్మాసనం ఆదేశించింది. అనంతరం కేసు విచారణను ఫిబ్రవరి 5కి వాయిదా వేసింది.వివేకా హత్య కేసులో తదుపరి దర్యాప్తుపై ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను

- మిగతా 7లో...

## నేల విషతుల్యమవుతోంది

- సేంద్రియ వ్యవసాయంపై సదస్సులో పాల్గొన్న నారాయణ, చిన్న జీయర్ స్వామి
- ప్రతి రైతు సేంద్రియ సాగు వైపు మళ్లాలన్న నారాయణ
- అత్యాశ వల్ల ప్రకృతి నాశనం అవుతోందన్న జీయర్ స్వామి

**పెన్ పవర్ డెస్క్:**నేలకొండపల్లిలోని సిద్ధార్థ యోగ విద్యాలయంలో సేంద్రియ వ్యవసాయంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రసాయన ఎరువులు, పురుగుల మందుల అధిక వినియోగంతో నేల విషతుల్యమవుతోందని, దీని ప్రభావం

- మిగతా 7లో...



## క్యాసినోలు, రికార్డింగ్ డ్యాన్సులకు విచ్చలవిడిగా అనుమతులు ఇచ్చారు



- సంక్రాంతి పండుగను అడ్డంపెట్టుకుని విచ్చలవిడిగా వ్యవహరించారన్న కల్యాణి
- మహిళలు బట్టలు విప్పి నాట్యాలు చేయాలంటూ కూటమి నేతలు బూతులు మాట్లాడారని ఆరోపణ
- ప్రభుత్వం ఒక్క కేసు కూడా నమోదు చేయలేదని మండిపాటు

- మిగతా 7లో...

# వాసవి దేవి ఆశీస్సులతో ఆర్యవైశ్యులకు అండగా కూటమి ప్రభుత్వం

శ్రీకాళహస్తి ,పెన్ పవర్ , జనవరి ,20 : శ్రీకాళహస్తి పట్టణం బహదురపేటలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో మంగళవారం ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అమ్మ బొజ్జల బృందమ్మా ,అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి అగ్నిగుండం కార్యక్రమాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.
ఈ కార్యక్రమాన్ని శ్రీ వాసవి ఆర్యవైశ్య సమాజం గౌరవ సలహాదారులు,వాసవి మహిళా సంఘం, వాసవి యువజన సంఘం సభ్యులు సమన్వయంతో అత్యంత ఘనంగా నిర్వహించారు.

పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి జిల్లా । చిత్తూరు జిల్లా । వై.ఎస్.ఆర్. కడప జిల్లా ।



# వజ్రం కిషోర్‌కు భరోసా:

## ఆసుపత్రిలో బొజ్జల బృందమ్మ పరామర్శ

శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,జనవరి ,20 :
శ్రీకాళహస్తి పట్టణ టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి, నందమూరి అభిమాన సంఘం రాష్ట్ర నాయకుడు వజ్రం కిషోర్‌పై పెనుబాక గ్రామంలో వైసీపీ మూకలు జరిపిన దాడిని టీడీపీ నేతలు తీవ్రంగా ఖండించారు. కూటమి ప్రభుత్వంలో శాంతిభద్రతల పరిరక్షణకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,కఠిన చర్యలు చేపడుతున్నా, వైసీపీ అల్లరి మూకలు 'రప్పా.. రప్పా' నినాదాలతో రెచ్చిపోతూ ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న తీరును సహించలేకే వైసీపీ శక్తులు ఇటువంటి దాడులకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. ఈ ఘటనపై పోలీసు యంత్రాంగం వెంటనే స్పందించి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా దాడిలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వజ్రం కిషోర్‌ను శ్రీమతి బొజ్జల బృందమ్మ ,టీడీపీ నాయకులు పరామర్శించి, పార్టీ బాధితుడికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## ట్రాఫిక్ నియంత్రణ విషయంలో రాజీ పడేది లేదు -ఆత్మకూరు సిఐ గంగాధర్

ఆత్మకూర్ పెన్ పవర్ జనవరి 28.
ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో నేటి ఉదయం నుండి పట్టణంలోని ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించిన ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ +. గంగాధర్ రావు.. జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల మేడం ఆదేశాలతో తమ డిఎస్పి కే వేణుగోపాల్ సూచనలతో ఆత్మకూరు పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు సిఐ తెలిపారు.. పట్టణంలో నిర్దిష్టంగా కేటాయించిన ప్రదేశాలలోనే ఆటోలను, స్కూటర్లను ఇతర వాహనాలను నిలుపుదల చేయాలని ప్రధాన వీధిలో రోడ్డుకు అడ్డంగా రోడ్డు మార్జిన్ దాటి వాహనాలు నిలపరాదని అలా ఆదేశాలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా సీఐ తెలిపారు.. ఆర్టీసీ డిపో నుండి సత్రం సెంటర్ వరకు తమ సిబ్బందితో కలిసి ట్రాఫిక్ నియంత్రణ చేపట్టారు.. మున్సిపల్ బస్టాండ్ వద్ద ఆటో కార్మికులకు దీనిపై అవగాహన కల్పిస్తూ క్రమ పద్ధతిలో ఆటోలు ఉంచుకోవాలని సూచించారు.. అలాగే ఆత్మకూరు పట్ల ప్రజలు కూడా వాహనాలను ఎక్కడపడితే అక్కడ ఆపకుండా నిర్దేశించిన ప్రదేశాలలో ఉంచుకోవాలని పోలీసు వారి ఆదేశాలను అనుసరించాలని తెలిపారు.. పోలీసు వారి ఆదేశాలను ఉల్లంఘిస్తే వారిపై కేసును నమోదు చేస్తామని తెలిపారు...



# గూడూరులో కలెక్టర్ హిమాన్షు శుక్ల పర్యటన

గూడూరు,పెన్, పవర్,జనవరి,20:



జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల శుక్రవారం గూడూరు పట్టణంలో పర్యటించి గూడూరు, చిల్లకూరు, కోట మండలాల అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు హాజరై తమ తమ శాఖల ద్వారా అమలవుతున్న పథకాల పురోగతిని కలెక్టర్‌కు వివరించారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా తాగునీరు, విద్య, వైద్యం, ఉపాధి హామీ పనులు, రహదారులు, పారిశుద్ధ్యం వంటి కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గూడూరు పట్టణంతో పాటు చిల్లకూరు, కోట మండలాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించాలని, ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ సమీక్ష సమావేశంలో వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్





గూడూరు, పెన్ పవర్,జనవరి,20:
పోటు పాలెం గ్రామానికి చెందిన స్వర్గస్తులైన కవరగిరి పోలయ్య కుటుంబానికి శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ అందించిన రూ.3,000/- ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబ సభ్యులకు నాయకులు వాటం బేటీ హరికుమార్, నరేష్ మరియు స్థానిక నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.
అదేవిధంగా, అదే గ్రామానికి చెందిన స్వర్గస్తులైన గుంటపూడి మోహన్ కుటుంబానికి కూడా శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ మంజూరు చేసిన రూ.3,000/- ఆర్థిక సహాయాన్ని నాయకులు వాటం బేటీ హరికుమార్, నరేష్ తదితరులు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మృతుల కుటుంబాలకు ధైర్యం చెప్పి, ఈ కష్ట సమయంలో పార్టీ నాయకత్వం అండగా ఉంటుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వైసిపి సంస్థాగత కమిటీల ఏర్పాటు

ఆత్మకూర్ పెన్ పవర్ జనవరి 20.
ఆత్మకూరులో వైసిపి కార్యాలయంలో వైసిపి సంస్థాగత కమిటీల ఏర్పాటు స్థానిక మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డి నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, పార్టీ ముఖ్య నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యమన్నారు.జగనన్న 2.0లో కార్యకర్తలకు గౌరవప్రదమైన పరిపాలన కొనసాగుతుందని చెప్పారు.అదే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై తీవ్ర విమర్శలు చేశారు.ఎన్నడూ లేని విధంగా ఆంధ్ర రాష్ట్రంలో దారుణ పరిస్థితి చూస్తున్నామని అన్నారు.చంద్రబాబుకు మంచిని చెడుగా తాను చేసిన చెడును మంచిగా చెప్పుకోవడం వెన్నతో పెట్టిన విద్య అన్నారు.అబద్ధాలు చెప్పడం అసత్యాల ప్రచారాలు చేయడంలో చంద్రబాబు ప్రపంచంలోనే మొదటి ఉన్నారన్నారు.కూటమి నాయకులకు పోలీసులు దగ్గరుండి ఫ్లెక్సీలు కడుతున్నారు వైసిపి నాయకుల ఫ్లెక్సీలు మాత్రం వారే దగ్గర ఉండి తీసేస్తున్నారని అధికారం శాశ్వతం కాదని అధికారులు గుర్తుంచుకోవాలన్నారు.ల్యాండ్ టైటిలింగ్ అంశంలో తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని ఆరోపించారు.
ప్రజలు ఈ అబద్ధాలను నమ్మే పరిస్థితిలో లేరని స్పష్టం చేశారు

## పల్లిపాటి మాలకొండయ్యా కుటుంబానికి మేరిగ మురళీధర్ పరామర్శ



గూడూరు, పెన్, పవర్,జనవరి 20:
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గూడూరు పట్టణ 6వ వార్డు సభ్యులు పల్లిపాటి ఈశ్వర్ తండ్రి పల్లిపాటి మాలకొండయ్యా ఇటీవలే మృతి చెందిన విషయం విదితమే. ఈ సందర్భంగా ఉమ్మడి నెల్లూరు జిల్లా ఎమ్మెల్సీ మరియు గూడూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మేరిగ మురళీధర్ ఈశ్వర్ నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.మాలకొండయ్యా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన మురళీధర్, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కష్టసమయంలో పార్టీ తరపున మరియు వ్యక్తిగతంగా ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు పూర్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి మీడియా సహకరించాలి

## -ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ

నాయుడుపేట, పెన్ పవర్, జనవరి 20
సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధికి మీడియా మిత్రులు సహకరించాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ అన్నారు.మంగళవారం నాయుడుపేట పట్టణంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో జరిగిన నియోజకవర్గ మీడియా మిత్రుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు.నియోజకవర్గ అభివృద్ధిలో మీడియా పాత్ర కీలకమని,ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో పాత్రికేయులు వారధిలా పనిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పిలుపునిచ్చారు.2024 ఎన్నికల సమయంలో మీడియా మిత్రులు నాకు అన్నదమ్ముల్లా అండగా నిలిచారని తెలిపారు.మీ సహకారం మరువలేనిదని కొనియాడారు.ప్రస్తుతం మీడియా సోదరులు అందిస్తున్న మద్దతు తనకు ఎంతో ధైర్యాన్ని ఇస్తోందన్నారు.సేవే లక్ష్యంగా తాను రాజకీయాల్లోకి వచ్చానని, పదవుల కోసం కాదని తెలిపారు.ప్రజలకు మంచి చేయాలనే సంకల్పంతోనే రాజకీయాల్లోకి వచ్చానని తెలియజేశారు.నియోజకవర్గ ప్రజలు నేరుగా తనకు మెసేజ్‌లు, ఫోటోలు పంపి వారి సమస్యలను వివరిస్తున్నారని తెలిపారు.ప్రతి సమస్యను పరిష్కరించి, బాధితులకు అండగా ఉండటమే ప్రాధాన్యత గా పనిచేస్తున్నట్లు తెలిపారు.జర్నలిస్టుల చిరకాల కోరికైన ఇళ్ల స్థలాల విషయంలో తన పూర్తి సహకారం ఉంటుందన్నారు.అర్హులైన ప్రతి మీడియా ప్రతినిధికి ఇళ్ల స్థలం వచ్చేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని అన్నారు.సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్,సంబంధిత శాఖల మంత్రులు, ముఖ్యమంత్రిలను కలిసి ప్రత్యేక నిధులు తీసుకువస్తానని హామీ ఇచ్చారు. మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వాస్తవాలను ప్రచురించాలన్నారు. నియోజకవర్గ ప్రజా సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చి, అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ,సూళ్లూరుపేట ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్, శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు,చిల్లకూరు పిఎసిఎస్ డైరెక్టర్ పెళ్ళకూరు గోపాలకృష్ణ,నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు జివిఆర్ నాయుడు, ఓజిలి, పెళ్ళకూరు, సూళ్లూరుపేట మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు విజయకుమార్ నాయుడు, సంచి కృష్ణయ్య,కొక్కు శంకరయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు అవధానం సుధీర్, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పసల గంగా ప్రసాద్, తిరుపతి పార్లమెంటు మహిళా ఉపాధ్యక్షురాలు చెందేటి సుజాత, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు,నియోజకవర్గంలోని వివిధ పత్రికల రిపోర్టర్లు,టీవీ ఛానళ్ల ప్రతినిధులు పాల్గొన్నారు



02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# బడుగు వర్గాలపై దాడులకు వైసీపీ బాధ్యత జగన్ బీసీల బద్ధశత్రువు

## - డా. ఉమేష్ రావు



శ్రీకాళహస్తి , పెన్ పవర్ ,జనవరి ,20 :
జ్యోతిబా పూలే, అంబేద్కర్ వంటి మహానుభావుల ఆశయ సాధకుడు చంద్రబాబు అయితే,బిసి వర్గాల బలిగోరే బడుగు వర్గాల బద్ధశత్రువు మాత్రం జగన్ రెడ్డి అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు.తనకు అధికారం దక్కలేదని పగతో రగిలిపోతున్న జగన్, 'రప్పా రప్పా' సంస్కృతిని తీసుకొచ్చి వైసీపీ ఉన్మాదులతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ మరో బీసీ నేతని బలి తీసుకున్నాడని ఆరోపించారు.కాకినాడ జిల్లా అల్లిపూడి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడి జన్మదిన వేడుకలకు వెళ్లి తిరిగి వస్తూ ఉండగా,మాటు వేసి టీడీపీ బీసీ నేత లపై అతి కిరాతకంగా దాడి చేసిన సంఘటనలో బీసీ నేత బంగారయ్య చనిపోగా,మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయని,ఇది రాజారెడ్డి ఆటవిక సంస్కృతికి అద్దం పడుతోందని ఆరోపించారు.

తునిలో బీసీ నేత బంగారయ్యది వైసీపీ సైకో నాయకుల ప్రేరేపిత హత్యే అని, ప్రజలంతా పండుగకు గాలిపటాలు ఎగరేస్తుంటే...వైసిపి సైకో నాయకులు బిసి నేతల తలలు నరికే కార్యక్రమంలో ఉన్నారని, దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నాం అని, చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందని,చేసిన వారికి చట్టప్రకారం శిక్ష తప్పదని హెచ్చరించారు.

బీసీల పై అంతులేని కక్షను పెంచుకున్న వైసీపీ నాయకత్వం చేస్తున్న ఆటవిక దాడులను, హత్యలను కూటమి ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి, ఇటువంటి సంఘటనలకు పాల్పడే రాక్షసులను కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలను కూటమి ప్రభుత్వం ఉపేక్షించదు. తప్పు చేసిన ఎవరిని వదిలి పెట్టేది ఉండదు. ఇప్పటికైనా వైసీపీ నేతలు 'రప్పా... రప్పా' సంస్కృతిని పక్కన పెట్టకపోతే, కూటమి ప్రభుత్వంలో చట్ట ప్రకారం ఎవరూ తప్పించుకోలేరని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియుఅభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాలభాస్కర్ ముదిరాజ్,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి,సంజాకుల మురలీకృష్ణ, భాస్కర్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# పొలంలో డొంక లోకి పశు వైద్యశాల రబ్బీసు

విడవలూరు పెన్ పవర్ జనవరి 20.
విడవలూరు మండలం మన్మధరావుపేటలోని పొలంలో డొంక ఏర్పాటుకు పశు వైద్యశాలలో పురాతన భవనానికి చెందిన రబ్బీస్ను తరలించడం జరిగిందని గ్రామ రైతులు తెలిపారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పొలంలో డొంక లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఆమెను డొంక బాగు చేసేందుకు లక్ష రూపాయలు నగదు మంజూరు చేశారన్నారు. ఆ నగదుతో పశువైద్యశాల అధికారులను సంప్రదించి శిథిలావస్థలో ఉన్న భవనానికి చెందిన రబ్బీసును డొంక కు తోలుకోవటం జరిగిందన్నారు. కానీ కొన్ని పత్రికలలో ఎమ్మెల్యే ఇచ్చిన నగదును దుర్వినియోగం చేసి అధికారుల ప్రమేయం లేకుండా ఇస్తానుసారంగా పశువైద్యశాల భవనాన్ని కూల్చారని అవాస్తవాలు ప్రచురించారని వారు ఆరోపించారు. నాయకులకు ఎలాంటి సంబంధం లేదని ఎమ్మెల్యే ఇచ్చిన నగదును తామే ఉపయోగించుకున్నామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# సహ చట్టంపై ప్రజలు అవగాహన పెంచుకోవాలి

## - తాసిల్దార్ ఉదయ్ సంతోష్


పలమనేరు,పెన్ పవర్,జనవరి 20,
ప్రజలు సమాచార చట్టంపై అవగాహన పెంచుకోవాలని తాసిల్దార్ ఉదయ్ సంతోష్ తెలిపారు.సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చి 20సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సహచట్టంపై రాష్ట్రవ్యాప్తంగా అధికార యంత్రాంగానికి,ప్రజలకు అవగాహన కల్పించాలన్న ప్రభుత్వ ఆదేశంతో వి.కోట తాసిల్దార్ ఆధ్వర్యంలో స్త్రీశక్తి భవనంలో వి.కోట మండల స్థాయి అధికారులకు, ప్రజలకు సమాచార హక్కుచట్టం 2005 పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం ప్రజలకు వజ్రాయుధం లాంటిదని ప్రజలు అవగాహన పెంచుకోవాలని తాసిల్దార్ ఉదయ్ సంతోష్ తెలిపారు.

జవాబుదారీతనం, పారదర్శకతకు పెద్దపీట వేస్తూ తీసుకొచ్చిన సమాచార హక్కు చట్టాన్ని ప్రతి పౌరుడు తెలుసుకోవాలన్నారు.

సమాచారహక్కు చట్ట పరిరక్షణ సమితి అధ్యక్షులు గిరిబాబు సహ చట్టాన్ని వినియోగించుకునే విధానం సహ చట్టం పట్ల ప్రజలు తెలుసుకోవాల్సిన మెలకువలు,అధికారులు వ్యవహరించాల్సిన తీరు,దరఖాస్తు చేయు విధానం,సమాచారం తీసుకోవడంలో అనుసరించాల్సిన ప్రక్రియను సవివరంగా వివరించారు. సమాచార హక్కు చట్టాన్ని ప్రతి పౌరుడు వినియోగించుకుంటే అవినీతి రహిత సమాజ నిర్మాణం నిర్మిత మవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ మోహన్ రెడ్డి,ఎంఈఓ చంద్రశేఖర్,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అజయ్,మండల అధికారులు స్వచ్ఛంద సేవ సంస్థ ప్రతినిధులు రమేష్ బాబు,శివరాం,సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

**సహ చట్టం చెప్పడానికి మాత్రమేనా,ఆచరించరా?**

సహకార చట్టంపై ప్రజలు అవగాహన పెంచుకోవాలి అంటున్న అధికారులే అదే సహకార చట్టాన్ని చెత్త కుప్పల్లో పడేసిన వైనం, తేటతెల్లం అవుతోంది.
వి.కోట మండల కేంద్రానికి
చెందిన బాధితుడు గత సంవత్సరం 9వ నెలలో మండల తసిల్దార్ 11వ తేదీన ఇచ్చారు.అలాగే పలమనేరు నందున్న ఆర్డీవోకు అక్టోబరు నెల 23వతేదీ ఇవ్వగా,భాదితుని గడువు తీరినా అధికారుల్లో ఎటువంటి స్పందన లేదు. చివరకు ఈ అధికారులపై ఫిర్యాదు చేస్తూ కమీషనర్ కు గత డిసెంబరు నెల 16వ తేదీన అందించామని బాధితులు అన్నారు.దీనిని బట్టి చూస్తే సమాచార హక్కు చట్టంపై ప్రసంగాలు చేయడం తప్ప ఇంకేమీ చేయరని అర్థమవుతోంది.



సమాచారం కోసం దరఖాస్తు

తేది: 11-09-2025

పౌరసమాచార అధికారి / కేంద్ర పౌర సమాచార అధికారి
కార్యాలయం పేరు : M.R.O. కార్యాలయము
చిరునామా : V.KOTA

పౌర సమాచార అధికారిగారికి

సమాచారం కోసం విన్నపం

సమాచార హక్కు చట్టం 2005, సెక్షను 6 (1) ననుసరించి కింది సమాచారాన్ని సెక్షను 4(4) ప్రకారం తెలుగు భాషలో, ప్రతి పేజీనీ సెక్షను 2(J)(ii) ప్రకారం ధ్రువీకరించి ఇవ్వగలరు.

1. [illegible]

2. [illegible]

దరఖాస్తు రుసుము రూ. 5/- ఇండియన్ పోస్టలు ఆర్డరు/ కోర్టు ఫీ స్టాంపులు/ చలాను/ నగదు/ డిమాండు డ్రాఫ్టు/ బ్యాంకర్స్ చెక్కు (వివరాలు)........ ఆంధ్రప్రదేశ్ సమాచార హక్కు (రుసుము, ధరల నియంత్రణ) నియమాలు - 2005 ప్రకారం చెల్లిస్తున్నాను: రశీదు ఇవ్వగలరు.

కృతజ్ఞతలతో
భవదీయ


(దరఖాస్తుదారు సంతకం)

దరఖాస్తుదారు చిరునామా

# విద్యతోనే పేదరికం దూరం

## -ఓబులాయిపల్లి జెడ్పీ హైస్కూల్‌లో నోట్‌బుక్స్ పంపిణీ





శ్రీకాళహస్తి రూరల్,పెన్ పవర్ ,జనవరి ,20 :
ఓబులాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్సిలు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపి మాట్లాడుతూ, ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, దాతలు విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడడం ఎంతో అభినందనీయమని అన్నారు. ప్రముఖ సంఘ సేవకులు నరేంద్ర కుమార్ వారి కుమారుడు మోక్షిత్ పుట్టినరోజు సందర్భంగా ఈ నోట్‌బుక్స్ పంపిణీ చేయడం తమకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. విద్యతోనే విద్యార్థులు అభివృద్ధి సాధిస్తారని, భవిష్యత్తులో కూడా తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రగతి స్వచ్ఛంద సంస్థ కన్వీనర్ చంద్రశేఖర్, కో-కన్వీనర్ రామచంద్ర, ఉపాధ్యాయులు మోహన్ బాబు, రాజేష్, తిలక్ కుమార్, సాదిక్ భాషా, ముని చంద్ర, లోకనాథ్ రెడ్డి, జ్ఞాన ప్రసన్న, షహనాజ్‌తో పాటు విద్యార్థులు, దాతలు నాగేంద్ర కుమార్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

# సుఖ బ్రహ్మ ఆశ్రమంలో దివ్య దినోత్సవం

# శాస్త్రోక్తంగా హోమ పూజలు, భక్తుల ఆధ్యాత్మిక సందడి





శ్రీకాళహస్తి , పెన్ పవర్ ,జనవరి ,20 :
శ్రీకాళహస్తి శుక బ్రహ్మ ఆశ్రమంలో దివ్య దినోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో, శాస్త్రోక్త విధానంలో ఘనంగా నిర్వహించారు. ఆశ్రమాన్ని సద్గురు శ్రీ మలయాళ స్వామి ప్రారంభించిన దినాన్ని పురస్కరించుకొని విశేష హోమ పూజలు, పూజాది కార్యక్రమాలు చేపట్టారు.

ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ విద్యా స్వరూపానందగిరి స్వామి మాట్లాడుతూ, తపస్వి శ్రీ మలయాళ స్వామి స్థాపించిన ఈ ఆశ్రమం ధార్మిక, ఆధ్యాత్మిక సేవల్లో మరింత మహోన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే సద్గురు శ్రీ విద్యాప్రకాశానంద స్వామి రచించిన 'గీతా మకరందం' ప్రవచనాలకు దేశ విదేశాల్లోనూ విశేష ఆదరణ లభించిందని తెలిపారు.1950 సంవత్సరంలో మాఘ మాసంలో శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో సద్గురు శ్రీ మలయాళ స్వామి చేతుల మీదుగా సుఖ బ్రహ్మ ఆశ్రమం ప్రారంభమైంది. ఆశ్రమ వ్యవస్థాపకులు సద్గురు శ్రీ విద్యాప్రకాశానంద స్వామి నేతృత్వంలో ఆశ్రమ పరంపర ఆధ్యాత్మిక చింతనకు కేంద్రబిందువుగా మారింది. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఆశ్రమ స్థాపన దినోత్సవాన్ని దివ్య దినోత్సవంగా నిర్వహిస్తున్నారు.

ఈ ఏడాది దివ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, శ్రీ మలయాళ స్వామి, శ్రీ విద్యాప్రకాశానంద స్వామి చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఆగమోక్తంగా విశిష్ట హోమ పూజలు నిర్వహించారు. తదుపరి భక్తులతో కలిసి భగవద్గీత నామస్మరణ భజనలు చేశారు.

ప్రసంగంలో పీఠాధిపతులు శ్రీ విద్యా స్వరూపానందగిరి స్వామి మాట్లాడుతూ, శ్రీ విద్యాప్రకాశానంద స్వామి ఆరోగ్యం అనుకూలించి విదేశాల్లో పర్యటించి ఉంటే స్వామి వివేకానందుల మాదిరిగా అంతర్జాతీయ కీర్తి పొందేవారని పేర్కొన్నారు. నేటికీ విదేశాల నుంచి కాళహస్తికి వచ్చే భక్తులు ఆశ్రమాన్ని సందర్శిస్తూ గీతా మకరంద ప్రవచనాలను స్మరిస్తున్నారని తెలిపారు.

పుణ్యభూమిలో నెలకొల్పిన ఈ ఆశ్రమం ద్వారా ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతూ, సద్గురు శ్రీ విద్యాప్రకాశానంద స్వామి ఆశయాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.



# చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి

# 40 మందికి ఉచిత గ్యాస్ పంపిణీ



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ జనవరి 20.
బుచ్చి. మున్సిపాలిటీలోని 9 వ వార్డు శాంతినగర్ లోని శాలివాహన కళ్యాణ మండపంలో నిర్వహించినటువంటి ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ఉచిత గ్యాస్ కనెక్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ మాట్లాడుతూ బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలోని 9 వ వార్డు శాలివాహన కళ్యాణ మండపంలో నిర్వహించినటువంటి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉజ్వల యోజన పథకం ద్వారా సుమారు 40 మంది లబ్ధిదారులకు పైగా ఉచిత గ్యాస్ కనెక్షన్ పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు... కట్టెల పొయ్యిలతో ఇబ్బంది పడుతున్న మహిళలకు విముక్తి కలిగించడానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు... ప్రతి వార్డులోని కౌన్సిలర్లు, నాయకులు, అందరు కూడా ఈ నిరుపేద కుటుంబాలను గుర్తించి, వారికి కూడా ఈ ఉచిత గ్యాస్ కనెక్షన్ పంపిణీ అందించాలని, తెలియజేశారు... ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకారంతో బుచ్చిరెడ్డిపాలెం పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు.... ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ తో పాటు వైస్ చైర్మన్ ఎరుటపల్లి వెంకట శివ కుమార్ రెడ్డి, పటాన్ నస్రిన్, కౌన్సిలర్ల కత్తి నాగరాజు, రాచూరి సత్యం, బెలూమ్ మల్లారెడ్డి , కో ఆప్షన్ సభ్యులు షేక్ దస్తగిరి,టిడిపి నాయకులు కోటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, పటాన్ మహబూబ్ బాషా, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కాసా శ్రీనివాసులు, టిడిపి, బిజెపి, జనసేన, నాయకులు పాల్గొన్నారు..

## నాగిరెడ్డి కుటుంబానికి రూ.పదివేలు ఆర్థిక సహాయం - ఎన్.బి.కె ఫ్యాన్స్ అధ్యక్షులు రహిమాన్

కౌతాళం పెన్ పవర్ 20.
కౌతాళం మండలం కేంద్రంలో ఇటీవల ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన నాగిరెడ్డి కుటుంబానికి పది వేల రూపాయలను ఎన్.బి.కె ఫ్యాన్స్ అధ్యక్షులు రహమాన్ ఆర్థిక సహయం అందజేశారు మంగళవారం రోజు వారి కుటుంబాన్ని పరామర్శించి మరణించిన తల్లి కొడుకుకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

కౌతాళం పెన్ పవర్ 20. మండలంలోని కౌతాళం
వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయంలో మంగళవారం ఆర్య వైశ్యులు అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. తదనంతరం ఆలయ పురవీధుల్లో పల్లకి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి మాత అమ్మవారి గొప్పతనం గురించి శక్తి గురించి ఎంతో గొప్పగా చెప్పిన ఆచార్యులు. ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించినందుకు కూటమి ప్రభుత్వానికి అందుకు కృషి చేసిన ఆర్యవైశ్య పెద్దలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఐక్యమత్యంగా ఉంటే ఏదైనా సాధించగలం అనడానికి ఆత్మార్పణ దినోత్సవం ఉదాహరణ కలిసికట్టుగా ఉంటే ఏదైనా సాధించగలమని నిదర్శనం. ఈ కార్యక్రమంలో కౌతాళంలోని అన్ని గ్రామాల ఆర్యవైశ్యుల సమక్షంలో ఆర్యవైశ్యులకుల దేవత అయినటువంటి వాసవి మాత ఆత్మ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు

## బాల్య వివాహాలను అరికట్టడం మన అందరి బాధ్యత

నంద్యాల జిల్లా పెన్ పవర్ 20. బాల్య వివాహ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, బాల్య వివాహాలను అరికట్టడం మన అందరి సామాజిక బాధ్యత గా భావించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి పిలుపునిచ్చారు. మంగళవారం బాల్య వివాహ రహిత ముక్త్ భారత్ లో భాగంగా బండి ఆత్మకూరు మండలంలోని ఓంకార క్షేత్రంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి ఎల్ సి పీ ఓ. యన్ సుదర్శన్ రెడ్డి, సమన్వయకర్త ఓబులమ్మ మాట్లాడుతూ.. ఓంకార క్షేత్రంలో జరిగే వివాహాలలో బాల్య వివాహాలు జరగకుండా చూడాలని , ఒకవేళ జరుగుతున్నట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1098కి కాల్ చేయవలెనని, బాల్య వివాహాల వలన జరిగే అనర్థాలను , ఫోక్సో చట్టం మరియు శిక్షల గురించి అవగాహన కల్పించారు. .బాల్య వివాహం వలన బాలికలకు రక్షణ, ఆరోగ్యం, విద్య అభివృద్ధిలో ఆటంకం కలగడమే కాకుండా వారి కలలను సాకారం చేసుకొనే అవకాశం దూరం అవుతుంది. కావున ఈ సాంఘిక దురాచారాన్ని రూపుమాపడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని అక్కడికి విచ్చేసిన భక్తులకు, పురోహితులకు మరియు అక్కడి సిబ్బందికి అవగాహన కలిగించి అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తకోట గ్రామం నందు పశు ఆరోగ్య శిఖరం.

కోడుమూరు పెన్ పవర్ 20.
సి బెళగల్ మండలంలోని పశువైద్యాధికారి శృతి కీర్తి ఆదేశాల మేరకు కొత్తకోట గ్రామంలో పశు ఆరోగ్య శిభిరాలు జరిగినది. ఈ కార్యక్రమంలో పశువుల కు ఉచ్చితంగా నట్టల నివారణ త్రాపించడం జరిగింది మరియు గర్భకోశ వ్యాధులు పశువుల కు చికిత్స అందించడం మరియు వ్యాధి నిరోధక టీకాలు గురించి అవగాహన కల్పించడం మరియు ౹ూౡా సెమెన్ గురించి తెలియజేయడం, పశువుల కు ఇన్సూరెన్సు గురించి తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమం నకు గ్రామ సర్పంచ్ ఖ శ్రీనివాసులు మరియు దీ. హరి (ఞూ) నాయకులు, ఐతీ. ౢా చంద్రశేఖర్ (ౢూణ) ౡాఅతీ, మరియు ఖ. ధనుజయ్ ఆచారి (౹ూౡా) ౡాఅతీ, మరియు ఎ. రామకృష్ణ (ౡా) వీ. గౌస్ (౹ా), ఖ. మహేంద్ర (ౢూనౡా) గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పారదర్శకముగా సమస్యలను పరిష్కరించండి

పెన్ పవర్ 20. వలేటివారిపాలెం ప్రజా విజ్ఞప్తులకు వచ్చిన అర్జీలను సకాలంలో పారదర్శకంగా పరిష్కరించాలని సబ్ కలెక్టరు హిమ వంశీ అన్నారు. గత ప్రభుత్వంలో రి సర్వే చేసిన గ్రామాల్లో చోటు చేసుకున్న తప్పిదాలను ప్రభుత్వం ప్రకటించిన మార్గదర్శకాలు మేరకు తక్షణ పరిష్కరించాలని సూచించారు. భూ విస్తీర్ణం తేడాలను, జాయింట్ ఎల్పీఎంలు, పేర్ల తప్పులు, తదితర సమస్యలకు సంబంధించిన వాటిని రికార్డులు పరిశీలించి పరిష్కరించాలని రెవిన్యూ సిబ్బందికి చెప్పారు. నూతన మార్గదర్శకములను అనుసరించి రైతులకు సకాలములో వారి భూ సంబంధ సమస్యలను పరిష్కరించాలని సబ్ కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో తాహసిల్దార్ నయీం అహ్మద్ ప్రసాదు

## అమరా మాల్యాద్రి ఆధ్వర్యంలో శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా పారిశుధ్య కార్మికులకు బెడ్ షీట్లు పంపిణీ

గుడ్లూరు, పెన్ పవర్ 20.
: గుడ్లూరు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అమరా మాల్యాద్రి ఆధ్వర్యంలో శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవం సందర్భంగా గుడ్లూరు పారిశుధ్య కార్మికులకు బెడ్ షీట్లు పంపిణీ చేశారు. అమర మాల్యాద్రి కి పారిశుధ్య కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి చిత్రపటాన్ని పూలతో అలంకరించారు..మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అమరా మాల్యాద్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై వెంకటేశ్వరరావు, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు జొన్నలగడ్డ రమణమ్మ,టిడిపి నాయకులు ఉన్నం వెంకటేశ్వర్లు, రాళ్లపాడు గ్రామ కమిటీ అధ్యక్షుడు వైవి రమణయ్య, మాలకొండయ్య, పాలకీర్తి బ్రహ్మయ్య, సింగమనేని పద్మ, వెలుగు కార్యాలయ సిబ్బంది, జనసేన మండల పార్టీ అధ్యక్షులు సన్నిశెట్టి గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు



## జనవరి 26 నుండి ఫిబ్రవరి 01వ తేదీ వరకు శ్రీ గోవిందరాజస్వామి వారి తెప్పోత్సవాలు

తిరుపతి/పెన్ పవర్/జనవరి 20:
తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో జనవరి 26 నుండి ఫిబ్రవరి 01వ తేదీ వరకు తెప్పోత్సవాలు జరుగనున్నాయి.ఏడు రోజుల పాటు సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు స్వామివారు దేవేరులతో కలిసి శ్రీ గోవిందరాజస్వామివారి పుష్కరిణిలో తెప్పలపై విహరిస్తారు. ఆ తరువాత ఆలయ మాడ వీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహిస్తారు.జనవరి 26న శ్రీ కోదండరామస్వామివారు, జనవరి 27న శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ పార్థసారథిస్వామి వారు, జనవరి 28న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారు, జనవరి 29న ఆండాళ్ అమ్మవారితో కలిసి శ్రీకృష్ణస్వామివారు, జనవరి 30, 31, ఫిబ్రవరి 01 తేదీల్లో అమ్మవార్లతో శ్రీ గోవిందరాజస్వామి వారు తెప్పలపై భక్తులకు కనువిందు చేయనున్నారు. చివరి రోజు తెప్పోత్సవం అనంతరం ఎదురు ఆంజనేయస్వామివారి సన్నిధికి స్వామివారు వేంచేపు చేస్తారు.

## పులికాట్ మత్స్యకారుల సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ఎంపీ గురుమూర్తి

**సమస్య పరిష్కారం కోసం మరోసారి పార్లమెంటులో**

**వేదికగా ప్రశ్నిస్తామని మత్స్యకారులకు హామీ**



తిరుపతి/పెన్ పవర్/జనవరి 20
తిరుపతి జిల్లా పులికాట్ ప్రాంతంలో కొనసాగుతున్న అంతర్రాష్ట్ర జల వివాదం సమస్య గురించి స్థానిక మత్స్యకారులు తిరుపతి ఎంపీ గురుమూర్తి దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాలోని సుమారు 24 గ్రామాల మత్స్యకారులకు పులికాట్ సరస్సు, దాని పరిసర తీర ప్రాంతాల్లో చేపల వేటే ప్రధాన జీవనాధారమని, అందులో ఐదు గ్రామాలు పూర్తిగా మత్స్యవృత్తిపైనే ఆధారపడి ఉన్నాయని వారు ఎంపీకి వివరించారు.పన్నంగాడు ప్రాంతంలో ఉన్న పులికాట్ సరస్సు పబ్లిక్ పులికాట్ మ్యాప్స్ ప్రకారం పూర్తిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిధిలోనే ఉందని, ఈ ప్రాంతం అంతర్రాష్ట్ర సరిహద్దుకు సుమారు 3.34 కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికీ తమిళనాడు రాష్ట్రానికి చెందిన మత్స్యకారులు సరిహద్దులు మార్చేశారని అందువలన చేపల వేట కొనసాగించడం సమస్యగా మారిందని మత్స్యకారులు తెలిపారు. దీనివల్ల తరచు ఘర్షణలు చోటుచేసుకుంటూ, స్థానిక మత్స్యకారులు భయభ్రాంతులకు గురవుతూ జీవనాధారం కోల్పోయే పరిస్థితి నెలకొందని ఎంపీకి తెలియజేశారు.ఈ అంశం గురించి వారితో మాట్లాడిన ఎంపీ ఈ సమస్య గురించి గతంలో పార్లమెంటు సమావేశాలలో మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ విషయమై మరోసారి పార్లమెంటులో ప్రస్తావిస్తానని వారికి తెలిపారు. ఈ సమస్యపై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడిన ఎంపీ గురుమూర్తి అక్రమ చొరబాట్లను అరికట్టి స్థానిక మత్స్యకారులకు రక్షణ కల్పించాలని, వారి సంప్రదాయ మత్స్యకార హక్కులను కాపాడేలా శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.



## 'ఓటు'తోనే ప్రజాస్వామ్యం

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ జనవరి 20.
ప్రతి ఒక్కరూ ఓటు హక్కుని సక్రమంగా వినియోగించుకోగలిగినప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోందని బెజవాడ బుజ్జమ్మ జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. సుజాత అన్నారు. "మన ఓటు -మన ప్రభుత్వం" అనే అంశంపై బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయిలో వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకునే అవకాశం ఐదేళ్లకోసారిఓటు ఉన్న ప్రతి ఒక్కరికి లభిస్తుందని తెలిపారు. మన దేశానికి స్వాతంత్రం సిద్ధించి 80 సంవత్సరాలు అయినా ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయెంటే రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు కారణమన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులను జిల్లా స్థాయికి పంపుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ గ్రూపు సభ్యులు గండికోట సుధీర్ కుమార్,ఉపాధ్యాయులు భారతి, వసంత, సుబ్బమ్మ సిఆర్ఎంటిలు మల్లీశ్వర్ రెడ్డి,మహేష్, మస్తానయ్య, శీనయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పించండి.

**-కమిషనర్ ఎన్.మౌర్య, ఐఏఎస్.**



తిరుపతి /పెన్ పవర్/జనవరి 19
నగరంలోని కర్ణాల వీధిలోని మునిసిపల్ స్కూల్ లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌళిక సదుపాయాలు కల్పించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య, ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కార్పొరేటర్ నరసింహ ఆచారి, అధికారులతో కలసి కర్ణాలవీధి లోని మునిసిపల్ స్కూల్ ను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్బంగా కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన అన్ని మౌళిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. స్కూల్ లోని తరగతి గదుల్లో టైల్స్ తో ఫ్లోరింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అప్పర్ బ్రిడ్జి లో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలని తెలిపారు.
ఇరుకుగా ఉన్న అంగన్వాడీ కేంద్రంలో తగు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పక్కనే ఉన్న మస్టర్ కేంద్రంలో నిరూపయోగంగా ఉన్న వస్తువులు శుభ్రం చేసి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, డి.ఈ.లు రాజు, లలిత, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

## పశువుల ఆరోగ్యం కోసం ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసిన కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి





కోవూరు పెన్ పవర్ 20.
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పశుసంవర్ధక శాఖ అచ్చంనాయుడు ఆదేశాల మేరకు కోవూరు నియోజకవర్గ శాసన సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచనల మేరకు" పశువుల ఆరోగ్యం కోసం ప్రత్యేక శిబిరాలను ఇనమడుగు గ్రామ'పంచాయతీ లో వెటర్నరీ హాస్పిటల్ నందు ఏర్పాటు చేయడం జరిగింది" ఈ సందర్భంగా అక్కడ పశువులకు అందిస్తున్న వైద్య సేవల గురించి వైద్యులను అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో" పశుసంవర్ధక శాఖ హాస్పిటల్ అసిస్టెంట్ డైరెక్టర్ ఐ కృష్ణ మౌర్య!డాక్టర్ ఎస్.కె. సుభాన్. లేగుంటపాడు వెటర్నటీ డాక్టర్ ఎస్.కె ఆరిఫ్ తో కలిసి కోవూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా హాస్పిటల్ సిబ్బంది కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇనమడుగు గ్రామ రైతులు ఉచిత పశువుల వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని! తెలియజేశారు జనవరి 19 నుండి జనవరి 31 వరకు. పలు రకాల అందించే సేవలు పశువైద్య చికిత్సలు నట్టల నివారణ మందుల పంపిణీ
గర్భకోశ వ్యాధులకు చికిత్స పశువ్యాధి నిర్ధారణ పరీక్షలు
వ్యాధి నిరోధక టీకాలు. అందజేస్తారు యజమానులకు ఇదొక గొప్ప అవకాశం గా భావించి ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో" కోవూరు మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ కె.సుభాన్! పప్పు వెంకటేశ్వర్లు సోనగిరి సీనయ్య కోడి అరుణ్ ఎస్ కే హజరత్ వెన్నపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మిగనూర్ పట్టణంలో ఉన్నకోతులబావి ఎవరిది ?

ఎమ్మిగనూరు పెన్ పవర్ 20.
ఎమ్మిగనూరు పట్టణం సంతమార్కెట్ కోర్టు రోడ్డు కూడలిలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామివారి గుడి (కోతులబావి) స్థలంలో ఉన్న ఆక్రమణలను నిన్న మున్సిపాలిటి తొలగించడం ప్రారంభించింది. దాదాపు పన్నెండు సెంట్ల స్థలంలో శ్రీ ఆంజనేయ స్వామివారి ఆలయం మరియు ఒక దిగుడుబావి ఇక్కడ ఉండేది. ప్రస్తుత కోర్టు ప్రభుత్వ ఆసుపత్రి గా ఉన్న రోజుల్లో ఈ బావిని ప్రజలు త్రాగునీటి అవసరాలకువినియోగించుకొనేవారు. ఈ స్థలం సర్వే నెంబర్ 321 లో ఉంది. 321 సర్వే నెంబర్ లోని దాదాపు 70 ఎకరాల భూమిప్రభుత్వగ్రామపోరంబోకు భూమిగా బ్రిటిష్ రికార్డుల కాలంనాటి నుండి నమోదు చేయబడి ఉంది. అంటే సంతమార్కెట్ మొత్తం, కోతులబావి స్థలం బ్రిటిష్ కాలంనుండి ప్రభుత్వ భూమికి చెందినదే. ఇందులో సందేహంలేదు. 2017 వ సంవత్సరంలో కొందరు వ్యక్తులు కోతులబావి స్థలాన్ని అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. దీనిపై వాస్తవ రికార్డులు తెలుపుతూ నేను జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు పంపాను. దీనిపై జిల్లా కలెక్టర్ మరియు జిల్లా రిజిస్ట్రార్ విచారణ జరిపి అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయమని తనను ఆదేశించినట్లు ఇందుకు సంబంధించిన రికార్డులు తనకు ఇవ్వాలని ఎమ్మిగనూరు సబ్ రిజిస్ట్రార్ మున్సిపల్ కమిషనర్ కి లేఖ వ్రాయడం జరిగింది. ( ౡావ్వతీ చీశ్: ౡా=ౡా ¯+=/చీఅశ్రీ/2017, ఝ్వస 14-12-2017). అప్పటి ఎమ్మెల్యే నాగేశ్వర రెడ్డి ఈ విషయంలో మౌనంగా ఉన్నాడు. ప్రస్తుతం ఇక్కడి ఆక్రమణలను మున్సిపాలిటి తొలగించి రేకుల షెడ్ల నిర్మాణం చేయాలని ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. షాపులను మున్సిపాలిటీ ఆక్రమణలో ఉంచి ఒక్కో అంగడి నుండి లక్షల్లో నాయకులు అనధికారికంగా వసూళ్లు చేసుకోవాలని వ్యూహం నడుస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఈ స్థలం " కోతుల బావి శ్రీ ఆంజనేయ స్వామిగుడికి చెందినదే. తక్షణం ఈ స్థలాన్ని, గుడిని దేవాదాయశాఖ గాని హిందూ సంస్థలు గాని స్వాధీనం చేసుకోవాలి. దాదాపు పది కోట్లు విలువ చేసే ఈ స్థలం ప్రైవేటు కబ్జాలో గాని మునిసిపాలిటీ ముసుగు ఆక్రమణలో గానీ ఉండటానికి వీలులేదు. జిల్లా కలెక్టర్ జోక్యంచేసుకొని స్థలం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలి. కోనేరు నాగేంద్ర ప్రసాద్.



# సి.బెళగల్‌లో ఘనంగా ఏపీజేఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక


## మండల గౌరవ అధ్యక్షులు పి నాగరత్నం మండల అధ్యక్షులు ఎం వెంకప్ప లను ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



కోడుమూరు పెన్ పవర్ 20.
సి.బెళగల్ మండలంలో మంగళవారము ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫొరం మండల నూతన కార్యవర్గ ఎన్నిక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ జే ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే హరినాథ్ రెడ్డి. కె మధు సుధాకర్ రాష్ట్ర కార్యదర్శి. టి రామకృష్ణ జిల్లా అధ్యక్షుడు. ఎస్ ఎన్ ప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షుడు. మరియు సి సుదర్శన్ ఏపీ జేఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పాల్గొన్నారు. సి.బెళగల్ ఏపీ జిఎఫ్ గౌరవ అధ్యక్షులు నాగరత్నం మండల అధ్యక్షులు ఎన్ వెంకప్ప ఉపాధ్యక్షులు ఎం యువరాజ్ ఏ అశోక్ కుమార్ ప్రధాన కార్యదర్శి బండారు బడే సాబ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ జి చంద్రశేఖర్ యాదవ్ సెక్రెటరీ ఎస్ మాణిక్యం శ్రీ రంగన్న కోశాధికారి యు నరసింహులు సహాయ కార్యదర్శి ఎం మహేష్ పి దస్తగిరి కార్యవర్గ సభ్యులు ఈ మద్దిలేటి ఎస్ జాను 13 మందితో కలిసి యూనియన్ ఏర్పాటు చేసుకోవడం జరిగినది
ఏపీ జె ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ విలేకరుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ తరపున పోరాటాలు జరగాలని తమ న్యాయమైన డిమాండ్లకు పరిష్కరించేందుకు కృషి చేయాలని వారి పిలుపునిచ్చారు మండలంలో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించే దిశగా కృషి చేసి ప్రతి విలేకరి తమ వృత్తికి న్యాయం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమం అనంతరం రాష్ట్ర జిల్లా అధ్యక్షులను విలేకరులు ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులను కార్యవర్గ సభ్యులను రాష్ట్ర జిల్లా నాయకులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో సి.బెళగల్ మండల అధికారులు ఎస్సై యు వేణుగోపాల్ రాజు ఏపిఎం రమేష్ డిప్యూటీ ఎంపీడీవో మహేశ్వరి డిప్యూటీ తాసిల్దార్ పురుషోత్తముడు అధికారులు పాల్గొన్నారు

# శ్రీ వాసవి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే ఇంటూరి

## -శ్రీ వాసవి అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి



కందుకూరు, పెన్ పవర్ 20.
శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా కందుకూరు పట్టణంలోని పెద్ద బజారు నందు ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు వాసవి అమ్మవారికి అధికారికంగా పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల కులదైవం శ్రీ వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని కూటమి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వం తరఫున గత సంవత్సరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమ్మవారికి అధికారికంగా ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు సమర్పించారని గుర్తు చేశారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గోదావరి జిల్లాల్లో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు అమరజీవి జలధార అని నామకరణం చేయడం ఇది శుభ సూచికమని అన్నారు. అమరావతిలో అమరజీ స్మృతి వనానికి 7 ఎకరాలు స్థలాన్ని కేటాయించి, అందులో 58 అడుగుల అమర జీవి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయించడం అమరజీవిని గౌరవించుకోవడమేనని అన్నారు. పెనుగొండను వాసవి పెనుగొండగా మార్చిన ఘనత కూటమి ప్రభుత్వాన్నిదని అన్నారు. అమ్మవారి ఆశీస్సులు కందుకూరు నియోజకవర్గ ప్రజలకు, కూటమి ప్రభుత్వానికి ఉండాలని ఎమ్మెల్యే ఇంటూరి ఆకాంక్షించారు.
అంతకుముందు ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు ఆలయం ప్రెసిడెంట్ కోట వెంకట నరసింహం ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో, మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును ఆలయ కమిటీ, ఆర్యవైశ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు మురారిశెట్టి సుధీర్ కుమార్, చక్కా వెంకట కేశవరావు, కోటా కిషోర్ బాబు, కాకుమాని ప్రవీణ్ కుమార్, కంకణాల వెంకటేశ్వర్లు, కొత్త వెంకటేశ్వర్లు, గుర్రం అల్లూరయ్య, చిన్న అల్లూరయ్య, పబ్బిశెట్టి వరదరాజ, ఇస్కాల మధు, మురారిశెట్టి వెంకటేష్ దేసు వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు ఉన్నం వీరాస్వామి, చిలకపాటి మధుబాబు, పోకూరి రాంబాబు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ రాజాబాబు

## -ప్రకాశం కలెక్టరుకు ప్రత్యేక అవార్డు
## -ఓటర్ల జాబితా మ్యాపింగులో పనితీరుకు గుర్తింపు

ఒంగోలు, పెన్ పవర్
ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ సమ్మరీ ( ఎస్.ఐ.ఆర్ )-2026లో ప్రకాశం జిల్లా కలెక్టర్ .పి.రాజాబాబుకు ప్రత్యేక అవార్డు దక్కింది. ఓటర్ల మ్యాపింగ్ లో సాధించిన పురోగతికిగాను బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డ్స్ -2025కు ఎంపిక చేసినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం తెలిపింది. 2002 ఎస్.ఐ.ఆర్. డేటాతో 2026 ఎస్.ఐ.ఆర్. డేటాను సరిపోల్చటంలో కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ నేపథ్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఈనెల 25వ తేదీన విజయవాడలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును కలెక్టర్ అందుకోనున్నారు

# దామచర్ల జనార్ధన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే ఇంటూరి

ఒంగోలు, పెన్ పవర్
లఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ పుట్టినరోజు సందర్భంగా నాయుడుపాలెంలోని ఆయన స్వగృహంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దామచర్ల జనార్ధన్ భవిష్యత్తులో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, రాజకీయ రంగంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు.

# విరబూసిన "మామిడి" పూత.



కడియం పెన్ పవర్
కడియం మండలంలోని పలు గ్రామాల్లో అనేక చోట్ల మామిడి చెట్లు విరబూసి కనువిందు చేస్తున్నాయి. కాయలు కాపుతో రైతులకు మంచి రాబడి వస్తుందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. చెట్లు గల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని చోట్ల రహదారుల చెంతన ఉన్న మామిడి చెట్లు చూపరులను అబ్బురపరుస్తున్నాయి. మండలంలోని జేగురుపాడు, మురమండ, దుళ్ల, మాధవరాయుడుపాలెం తదితర గ్రామాల్లో మామిడి చెట్లు అధిక పూతతో దర్శన మిస్తుండగా, జేగురుపాడు గ్రామానికి చెందిన రైతు వనమాలి శ్రీనివాస్ పొలంలో మామిడి చెట్టుఅధిక "పూత" తో ఆశ్చర్య పరుస్తోంది.

# శంఖవరం వద్ద రోడ్డును ప్రారంభించిన మంత్రి --గొట్టిపాటి

కనిగిరి,
కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని శంఖవరం గ్రామం వద్ద 1.3 కోట్ల రూపాయలతో నిర్మించిన నూతన రోడ్డును మంగళవారం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కనిగిరి శాసనసభ్యులు ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మరియు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, స్థానిక పార్టీ నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

# నితిన్ నబిన్ కి శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ కావలి పట్టణ శాఖ

కావలి పెన్ పవర్
భారతీయ జనతా పార్టీ కావలి ఒకటవ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు మంద కిరణ్ కుమార్ అధ్యక్షుడు బిజెపి కావలి పార్టీ కార్యాలయంలో నూతనంగా జాతీయ అధ్యక్ష పదవి బాధ్యతలు చేపట్టిన నితిన్ నబిన్ కి శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్స్ పంచుతూ సంబరాలు జరపడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా టెలికం అడ్వైజర్ కమిటీ సభ్యులు బిజెపి సీనియర్ నాయకులు కుట్టుబోయిన బ్రహ్మానందం మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షునిగా ఎన్నికైన నితిన్ నబిన్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈయన నియామకం యువ నాయకత్వానికి పెరుగుతున్న విశ్వాసాన్ని సూచిస్తుందని తెలిపారు. నితిన్ నబిన్ ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు, మూడు పర్యాయాలు మంత్రివర్గంలో పనిచేశారు .45 ఏళ్ల వయసులో జాతీయ అధ్యక్ష బాధ్యతలు చేపట్టటం యువతకు స్ఫూర్తిదాయకమని తెలిపారు ప్రపంచంలోనే అతిపెద్ద జాతీయ పార్టీ అధ్యక్షుడుగా యువతనుప్రోత్సహించడంలో బిజెపి జాతీయ న్యాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నరేంద్ర మోడీ సారధ్యంలో భారతీయ జనతా పార్టీలో యువత ప్రాధాన్యత ఉంటుందని నితిన్ నబీన్ ఎన్నిక తెలియజేస్తుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి సివిసి సత్యం, కొండాపురం మండల అధ్యక్షులు మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుడిపల్లి ప్రసన్నకుమార్, కార్యదర్శి మట్టా మల్లికార్జున, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు మంగమూరు వెంకటరెడ్డి, పల్ల పోతుల సాయికృష్ణ, యువమోర్చా ప్రధాన కార్యదర్శి మేదరమెట్ల మణిదీప్, నెల్లూరు సుభాష్, దేవాండ్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# పేదల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.....

## -రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
## -కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.2.54 కోట్ల చెక్కులు పంపిణీ చేసిన మంత్రి దామోదర రాజనర్సింహ

పెన్ పవర్
:మహిళా సాధికారత, పిల్లలకు నైపుణ్యాలతో కూడిన ప్రమాణవంతమైన విద్య, పేదల ఆరోగ్య భద్రతకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ ప్రాధాన్యత అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. మంగళవారం సంగారెడ్డిలోని పి.ఎస్.ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని సంగారెడ్డి శాసనసభ నియోజకవర్గ పరిధిలోని కంది, కొండాపూర్, సదాశివపేట, సంగారెడ్డి మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకం కింద చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం రూ.2.54 కోట్ల విలువైన చెక్కులను 254 మంది లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజలకు సామాజిక, ఆర్థిక, విద్యా, వైద్య భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యతని అన్నారు. ఆ దిశగా పేదల ఆరోగ్య భద్రత, వైద్య రక్షణకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతోందన్నారు. మహిళల ఉన్నతికి మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, పిల్లలకు నైపుణ్యాలు, ప్రమాణాలతో కూడిన విద్య అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడంలో భాగంగా వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా బాల భరోసా కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. వయోవృద్ధుల సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక బాధ్యత తీసుకుని ప్రణాము కార్యక్రమం ద్వారా వృద్ధుల డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేసిందని మంత్రి వివరించారు. ప్రజల ఆరోగ్య భద్రత ప్రభుత్వానిదేనని, ప్రతి పేదవాడికి నాణ్యమైన వైద్య చికిత్సలు అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఒకప్పుడు క్యాన్సర్ చికిత్స కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలోనే క్యాన్సర్ చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో కంటి సంబంధిత కాట్రాక్ట్ శస్త్రచికిత్సలు సహా అన్ని ఆధునిక వైద్య సేవలను సంగారెడ్డి ఆసుపత్రిలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి వెల్లడించారు. టి.జి.ఐ.ఐ.సి చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, అడగకుండానే ప్రజలకు ఏం కావాలో తెలుసుకుని అందించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాల అండగా నిలుస్తోందన్నారు. ఇంటి స్థలం ఉన్నా లేకపోయినా ఎమ్మార్వోకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులు గ్రామాభివృద్ధికి పాటుపడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, ఆర్డిఓ రాజేందర్, డాక్టర్ మౌనిక, తహసిల్దార్లు, లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎడిటర్ వ్యూ

# చిరంజీవి భక్త మార్కండేయుడు

సనాతన భారతీయ ఆధ్యాత్మిక పరంపరలో చిరంజీవులుగా కీర్తించబడిన మహర్షులలో మార్కండేయుడు ఒకరు. జన్మ మృత్యు చక్రానికి అతీతంగా నిలిచిన భక్తి శక్తికి ప్రతీకగా, ధర్మ బోధకుడిగా, తపస్సు మహిమాన్వితంగా నిలిచిన మహాత్ముడి స్మరణే మాఘ శుద్ధ తృతీయ నాడు జరిగే మార్కండేయ జయంతి. ఈ పవిత్ర దినం భారతీయ ఆలోచనా సంప్రదాయంలో మానవ జీవితానికి సంబంధించిన మౌలిక ప్రశ్నలకు సమాధానంగా నిలుస్తుంది. ఆయుష్షు పరిమితమా? మృత్యువు అపరాజితుడా? భక్తి మానవునికి ఏ మేరకు రక్షణగా నిలుస్తుంది? అనే ప్రశ్నలకు మార్కండేయ మహర్షి జీవితం సజీవ సమాధానంగా నిలుస్తుంది. మృకండు మహర్షి, మరుద్మతి దంపతులకు జన్మించిన మార్కండేయుడు చిన్ననాటి నుంచే అసాధారణమైన వైదిక సంస్కారాలతో, తపోనిష్ఠతో ఎదిగాడు. బ్రహ్మదేవుని వర ప్రభావంగా ఆయుష్షు పదహారు సంవత్సరాలకు పరిమితమైనా, ఆ కాలాన్ని సార్థకంగా మలచుకోవడమే లక్ష్యంగా ఆయన జీవితాన్ని తీర్చిదిద్దు కున్నాడు. ఆయుష్షు తక్కువనే వాస్తవం ఆయనను నిరాశకు గురి చేయలేదు. భక్తి ద్వారానే శాశ్వతత్వాన్ని పొందవచ్చన్న నమ్మకం ఆయన తపస్సుకు పునాది అయింది. చిన్న వయసులోనే శివారాధనలో లీనమై, ప్రాణాయామం, జపం, ధ్యానం ద్వారా తన అంతరంగ శక్తిని వికసింప జేశాడు. పదహారవ ఏట యముడు తన పాశంతో సమీపించిన సందర్భం భారతీయ పురాణ సాహిత్యంలో అత్యంత ఉద్వేగభరితమైన ఘట్టంగా నిలుస్తుంది. మృత్యువు ముఖాముఖి ఎదురైన వేళ మార్కండేయుడు భయపడలేదు. శివలింగాన్ని ఆలింగనం చేసుకొని, పరమశివుని శరణు వేడుతూ, నిరంతర జపంలో లీనమయ్యాడు. యమపాశం శివలింగాన్ని తాకిన క్షణమే, లింగాంతర్భూతుడైన శివుడు ఉద్భవించి, యముడిని శిక్షించి, మార్కండేయుడికి చిరంజీవిత్వాన్ని ప్రసాదించాడు. ఇది మృత్యువుపై విజయం కాదు; భక్తి ద్వారా భయంపై సాధించిన విజయం. శైవ సిద్ధాంతంలో ఈ సంఘటన మృత్యుంజయ తత్వానికి మూలంగా భావించ బడుతుంది. "త్ర్యంబకం యజామహే సుగంధిం పుష్టివర్ధనం?" అనే మహామృత్యుంజయ మంత్రం ఆరోగ్య, ఆయుర్దాయ, మోక్ష ప్రదాయకంగా విశ్వసించ బడుతుంది. మార్కండేయుడి జీవితమే ఈ మంత్ర తాత్పర్యానికి సజీవ ఉదాహరణగా నిలుస్తుంది. మార్కండేయ మహర్షి పేరుతో అనుసంధానమై ఉన్న మహామృత్యుంజయ మంత్రం కేవలం శబ్ద సమూహం కాదు; అది జీవన తత్వానికి ప్రతీక. ఆయుష్షు, ఆరోగ్యం, మనోబలం, మోక్షం అనే నాలుగు స్థాయిలను సమన్వయ పరిచే మంత్రంగా ఇది పరిగణింప బడుతుంది. ఈ మంత్రాన్ని ఆచరించిన భక్తుడే మార్కండేయుడని పురాణాలు చెబుతాయి. అందుకే మాఘ శుద్ధ తృతీయ నాడు ఈ మంత్ర జపానికి విశేష ప్రాధాన్యం కలదు.

మార్కండేయుడు కేవలం భక్తుడే కాదు; గొప్ప దర్శనికుడు, పురాణ వేత్త, ధర్మ ప్రచారకుడు. మార్కండేయ పురాణం ఆయన పేరుతోనే ప్రసిద్ధి చెందింది. ఇందులో దేవీ మహాత్మ్యం వంటి శక్తి ఉపాసనకు మూలమైన భాగాలు ఉన్నాయి. శైవ?శాక్త?వైష్ణవ సంప్రదాయాల మధ్య సమన్వయ దృష్టిని ప్రతిబింబించే గ్రంథమిది. మహాభారతంలో ఆయన ధర్మరాజు యుధిష్ఠిరునికి ఉపదేశించిన ధర్మబోధలు, భాగవత పురాణంలో ప్రళయ దర్శన ఘట్టాలు, ఆయన తత్వదృష్టికి నిదర్శనాలు. విశ్వ వినాశన సమయంలోనూ జీవ సత్యం ఎలా కొనసాగుతుందో ఆయన అనుభవాల ద్వారా పురాణాలు వివరిస్తాయి. మాఘ శుద్ధ తృతీయ నాడు మార్కండేయ జయంతిని అనేక ప్రాంతాల్లో శివారాధనతో జరుపుకుంటారు. శివాలయాల్లో రుద్రాభిషేకాలు, ఏకాదశ రుద్రాభిషేకాలు, మహామృత్యుంజయ హోమాలు నిర్వహించడం సంప్రదాయం. ఆయుష్షు వృద్ధి, వ్యాధి నివారణ, కుటుంబ శ్రేయస్సు కోసం భక్తులు ఉపవాస దీక్షలు చేపడతారు. ఈ ఆచారాల వెనుక ఉన్న భావం భయ నివారణ, ఆత్మబల వికాసం. శరీరానికి మందులు అవసరమైనట్లే, మనసుకు విశ్వాసం అవసరమన్న సత్యాన్ని ఈ జయంతి గుర్తుచేస్తుంది. మార్కండేయ జయంతి యొక్క తాత్విక సందేశం నేటి సమాజానికి మరింత ప్రాసంగికం. వేగవంతమైన జీవన శైలి, అనిశ్చిత భవిష్యత్తు, వ్యాధులు, మానసిక ఒత్తిళ్లు మానవుణ్ని భయగ్రస్తుడ్ని చేస్తున్న వేళ, భక్తి ఒక పారాయణం కాదు; అది జీవన ధైర్యమని మార్కండేయుడి జీవితం చాటి చెబుతుంది. మృత్యువు అనివార్యమైనప్పటికీ, మృత్యుభయానికి లోనుకాకుండా జీవించవచ్చని, ధర్మం?నమ్మకం?తపస్సు కలిసినప్పుడు మానవుడు అంతర్గతంగా చిరంజీవి అవుతాడని ఈ జయంతి బోధిస్తుంది. ఈ విధంగా మాఘ శుద్ధ తృతీయ మార్కండేయ జయంతి ఒక పురాణ స్మరణ మాత్రమే కాదు; మానవ జీవితానికి దారిదీపంగా నిలిచే ఆధ్యాత్మిక చైతన్య దినం. ఆయుష్షు కన్నా ఆశయం గొప్పదని, భయం కన్నా భక్తి బలమైనదని, శరీరం నశించినా సత్యాన్వేషణ నిత్యమని మార్కండేయ మహర్షి జీవితం శాశ్వతంగా మనకు గుర్తు చేస్తూనే ఉంటుంది.

# నేల విషతుల్యమవుతోంది

- 2 పేజీ తరువాయి

ప్రజల ఆరోగ్యంపై పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలాగే ప్రతి రైతు సేంద్రియ సాగు వైపు మళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో అత్యంత సారవంతమైన భూములు ఉన్నప్పటికీ యువత ఉపాధి కోసం విదేశాలకు వెళ్లాల్సి వస్తోందని నారాయణ అన్నారు. విత్తనాలు, ఎరువుల కంపెనీలు కార్పొరేట్‌ల చేతుల్లో ఉండటంతో లాభాలు బడా కంపెనీలకే చేరుతున్నాయని విమర్శించారు. చివరి ఊపిరి వరకు కమ్యూనిస్టు పార్టీలోనే పనిచేస్తానని స్పష్టం చేశారు.

ఈ సదస్సులో త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి కూడా పాల్గొని ప్రసంగించారు. భూమి పవిత్రతను కాపాడుకోవాల్సిన

అవసరం ఉందని, అత్యాశ వల్ల ప్రకృతి సమూల నాశనం అవుతోందని హెచ్చరించారు. హైబ్రిడ్ సాగు, పశుపోషణ వల్ల రోగాలు పెరుగుతున్నాయని, నేటి ఆహారం ఎక్కువగా కలుషితమైందని తెలిపారు. ప్రకృతి బాగుంటేనే మనిషి జీవించగలడని, భూమికీ ప్రాణం ఉందని, దానికి కూడా విరామం ఇవ్వాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

# పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్‌ను మించిన గమ్యస్థానం లేదు

- 2 పేజీ తరువాయి

అది ఒక వ్యూహాత్మక ప్రయోజనం (స్ట్రాటజిక్ అడ్వాంటేజ్) అని పారిశ్రామిక దిగ్గజాలకు చెప్పినట్లు 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు. "భారత్‌లోకి వస్తున్న విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో (ఖీణ×) దాదాపు నాలుగో వంతు వాటాతో, మా వ్యాపార నిర్వహణ వేగం ఏపీని ఒక ప్రధాన పెట్టుబడుల కేంద్రంగా నిలబెట్టింది. దీర్ఘకాలిక వృద్ధి కోసం మాతో భాగస్వాములు కావాలని ప్రపంచ పరిశ్రమలను ఆహ్వానిస్తున్నాను" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు.

2047 నాటికి భారతదేశం ప్రపంచ శక్తిగా ఎదుగుతుందని, ఈ పరివర్తనలో ఆంధ్రప్రదేశ్ ముందు వరుసలో నిలుస్తుందని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్ ఆకర్షించిందని అధికారిక విడుదల వెల్లడించింది. ఈ సెషన్‌లో గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, ఫ్యూయల్, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, లాజిస్టిక్స్, తయారీ రంగాల్లో ఉన్న అపారమైన పెట్టుబడి అవకాశాలపై చర్చ జరిగింది.

**భవిష్యత్ ప్రణాళికలు, ప్రభుత్వ మద్దతు**

వివిధ రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వ విధానాలను, పెట్టుబడి అవకాశాలను చంద్రబాబు నాయుడు విస్తృతంగా వివరించారు. గ్రీన్ అమ్మోనియా, గూగుల్ పెట్టుబడులు, ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్ గురించి పారిశ్రామికవేత్తలకు తెలిపారు. స్పేస్ సిటీ, పోర్టులు, విమానాశ్రయాలు, హైవే కనెక్టివిటీ వంటి అంశాలపై తాము ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో సంకీర్ణ ప్రభుత్వం పెట్టుబడిదారులకు అన్ని విధాలా అండగా నిలుస్తోందని భరోసా ఇచ్చారు. వ్యవసాయ, వైద్య రంగాల్లో డ్రోన్‌లను వినియోగించనున్నట్లు, 2026 నాటికి ఆంధ్రప్రదేశ్ నుంచి డ్రోన్ అంబులెన్స్‌ను ప్రారంభించాలని యోచిస్తున్నట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న 1,054 కిలోమీటర్ల సుదీర్ఘ తీరప్రాంతం, పోర్టులు, విమానాశ్రయాలే తమ బలం అని సీఎం పేర్కొన్నారు. రాబోయే 3-4 ఏళ్లలో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

**దావోస్ అనుభవం, మారిన పరిస్థితులు**

"నేను దశాబ్దాలుగా దావోస్‌లో ప్రపంచ ఆర్థిక వేదికకు హాజరవుతున్నాను. ప్రతిసారీ ఇక్కడికి వచ్చినప్పుడు పారిశ్రామికవేత్తలు, నిపుణుల నుంచి కొత్త విషయాలు నేర్చుకుంటాను. కొత్త ఆలోచనలను పంచుకుంటాను. టెక్నాలజీతో సహా వివిధ రంగాల్లో వస్తున్న మార్పులను తెలుసుకుని, దానికి అనుగుణంగా విధానాలను రూపొందిస్తాను. దావోస్‌లో ప్రపంచ పారిశ్రామికవేత్తల ఆలోచనలను అర్థం చేసుకుని రాష్ట్రాన్ని వ్యాపార అనుకూల రాష్ట్రంగా మారుస్తున్నాం" అని చంద్రబాబు అన్నారు.

"నాలెడ్జ్ ఎకానమీ (జ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థ) దేశ ఆర్థిక వ్యవస్థను మార్చేస్తుంది. సంపద సృష్టి జరుగుతుంది. భారతీయులు, ముఖ్యంగా తెలుగు ప్రజలు టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో ముందున్నారు. టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించుకుంటేనే అద్భుతమైన ఫలితాలు సాధించగలం. ప్రపంచంలో మరే దేశానికీ లేని యువశక్తి భారత్‌కు ఉంది. దేశానికి ప్రస్తుతం అసమానమైన, సమర్థవంతమైన నాయకత్వం ఉంది. గతంలో ఆంధ్రప్రదేశ్‌కు పారిశ్రామికవేత్తలను తీసుకురావడం చాలా కష్టంగా ఉండేది. ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదు. తెలుగు ప్రజల విజయాలు, ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఒక సానుకూల అంశంగా మారాయి" అని చంద్రబాబు వివరించారు.

# ఆ కంపెనీని కొనమంటారా, వద్దంటారా...

టెస్లా, స్పేస్‌ఎక్స్ అధినేత, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మరోసారి తన సోషల్ మీడియా పోస్ట్‌తో సంచలనం సృష్టించారు. యూరప్‌కు చెందిన అతిపెద్ద బడ్జెట్ ఎయిర్‌లైన్ 'ర్యాన్‌ఎయిర్'ను కొనుగోలు చేయమంటారా? అంటూ తన ఎక్స్ ఖాతాలో ఒక పోల్ ప్రారంభించారు. ర్యాన్‌ఎయిర్ సీఈఓ మైఖేల్ ఓ'లియరీతో జరిగిన తీవ్ర వాగ్వాదం తర్వాత ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. ర్యాన్‌ఎయిర్ విమానాల్లో స్టార్‌లింక్ సేవలను ఇన్‌ఫ్లైట్ వైఫైగా ఉపయోగించడంపై మొదలైన వ్యాపార విభేదం వ్యక్తిగత దూషణల వరకు వెళ్లింది. తమ వ్యాపారానికి స్టార్‌లింక్ ఖర్చులు సరిపడవని ర్యాన్‌ఎయిర్ ఆ ప్రతిపాదనను తిరస్కరించింది. ఈ క్రమంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ర్యాన్‌ఎయిర్ సీఈఓ ఓ'లియరీ.. మస్క్‌ను "ఒక ఇడియట్" అని, అతడిని ఎవరూ పట్టించుకోవద్దని వ్యాఖ్యానించారు. దీనిపై మస్క్ ఘాటుగా స్పందిస్తూ ఓ'లియరీ "అట్టర్ ఇడియట్" అని, "అతడిని ఉద్యోగంలో నుంచి తీసేయండి" అని పోస్ట్ చేశారు.

ఈ మాటల యుద్ధం నేపథ్యంలోనే మస్క్.. ర్యాన్‌ఎయిర్‌ను కొనుగోలు చేయాలా వద్దా అని పోల్ నిర్వహించారు. కొద్ది గంటల్లోనే ఈ పోల్‌కు 7,50,000కు పైగా ఓట్లు రాగా, 76.8 శాతం మంది

కొనుగోలుకు మద్దతు తెలిపారు. తనదైన శైలిలో స్పందించిన మస్క్, "ర్యాన్‌ఎయిర్‌ను 'ర్యాన్' అనే వ్యక్తి నడపాలి, అతడిని అసలైన పాలకుడిగా చేయడం మీ విధి" అంటూ చమత్కరించారు. అయితే, ఇది కేవలం సరదా పోలా లేక నిజంగానే టేకోవర్ చేసే ఉద్దేశం ఉందా అనే దానిపై మస్క్ ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. ఈ వ్యవహారం ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.

# క్యాసినోలు, రికార్డింగ్ డ్యాన్సులకు విచ్చలవిడిగా అనుమతులు ఇచ్చారు

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి మండిపడ్డారు. సంక్రాంతి పండుగను అడ్డుపెట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా కోడి పందాలు, క్యాసినోలు, రికార్డింగ్ డ్యాన్సులకు విచ్చలవిడిగా అనుమతులు ఇచ్చారని ఆరోపించారు. ఇది పాలనా వైఫల్యానికి నిదర్శనమని ఆమె విమర్శించారు. మహిళల బట్టలు విప్పి నాట్యాలు చేయాలంటూ కూటమి నేతలు బూతులు మాట్లాడుతున్నా, వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని హోంమంత్రి అనితను ప్రశ్నించారు. నడిరోడ్డుపై నిందితులను ఊరేగించే ధైర్యం లేదని ఎద్దేవా చేశారు. కూటమి నేతలకు ఒక న్యాయం, వైసీపీ నేతలకు మరో న్యాయమా అంటూ వరుదు కల్యాణి నిలదీశారు. కూటమి పాలన అంటే క్యాసినో పాలనగా మారిపోయిందని, రికార్డింగ్ డ్యాన్సులకు ఆంధ్రప్రదేశ్ కేరాఫ్ అడ్రస్‌గా మారిందని మండిపడ్డారు. మేక లేదా కేక్ కట్ చేస్తే కేసులు పెడుతున్న ప్రభుత్వం... మనిషి పీక కోసినా, మహిళలను అవమానించినా ఒక్క కేసు కూడా నమోదు చేయలేదని దుయ్యబట్టారు. ఈ విషయాలపై హోంమంత్రి అనిత తక్షణమే ప్రజలకు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. టీడీపీ అంటే తెలుగుదేశం కాదని, "తెలుగుదేశం డర్టీ పాలన"గా మారిందని వ్యాఖ్యానించారు.

# ఫ్రాన్స్ షాంపేన్ పై 200 శాతం పన్ను..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన ప్రకటన చేశారు. గాజా పునర్నిర్మాణం కోసం తాను ప్రతిపాదించిన శాంతి మండలి (బోర్డ్ ఆఫ్ పీస్)లో చేరేందుకు విముఖత ప్రదర్శించిన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ కు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఫ్రాన్స్ నుంచి అమెరికాలోకి దిగుమతయ్యే వైన్, షాంపేన్ లపై ఏకంగా 200 శాతం సుంకాలు విధిస్తానని హెచ్చరించారు. అయితే, టారిఫ్ లు విధిస్తానంటూ ట్రంప్ చేస్తున్న బెదిరింపులకు తాము లొంగబోమని మాక్రాన్ స్పష్టం చేశారు.

**మండలి నిబంధనలపై మాక్రాన్ అభ్యంతరం..**

ఇజ్రాయెల్ తో జరిగిన యుద్ధంలో గాజా పూర్తిగా చితికిపోయిన విషయం తెలిసిందే. యుద్ధం జరుగుతున్న సమయంలోనే గాజా పునర్నిర్మాణ బాధ్యత తమదేనని ట్రంప్ ప్రకటించారు. శాంతి చర్చలకు మధ్యవర్తిత్వం వహించి ఇజ్రాయెల్ తో యుద్ధం విరమింపజేశారు. గతంలో చెప్పినట్లుగానే గాజా పునర్నిర్మాణం దిశగా ట్రంప్ ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ క్రమంలోనే శాంతి మండలి ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన ట్రంప్.. అందులో చేరాలంటూ వివిధ దేశాలకు ఆహ్వానం పలికారు. ఫ్రాన్స్ కు కూడా ఆహ్వానం పలకగా.. మాక్రాన్ సున్నితంగా తిరస్కరించారు. శాంతి మండలి నిబంధనలు గాజా ప్రాంతానికే పరిమితం కాదని, మండలి పరిధి విస్తృతంగా ఉందని మాక్రాన్ చెప్పారు. ఐక్యరాజ్యసమితి సూత్రాలకు విరుద్ధంగా ఉండే అవకాశం ఉందన్నారు. అందుకే ట్రంప్ ఆహ్వానాన్ని తిరస్కరించినట్లు మాక్రాన్ వెల్లడించారు.

రష్యా, అర్జెంటీనా, భారత్, పాకిస్థాన్ సహా పలు దేశాలను శాంతి మండలిలో చేర్పించేందుకు ట్రంప్ ప్రయత్నిస్తున్నారు. దావోస్‌లో జరగనున్న సదస్సులో దీనిపై సంతకాలు చేయించాలని ట్రంప్ భావిస్తున్నట్లు సమాచారం. మరోవైపు ఈ మండలిలో శాశ్వత సభ్యత్వం ఆశించే దేశాలు కనీసం 1 బిలియన్ డాలర్ల నిధులు సమకూర్చాలని ట్రంప్ నిబంధన పెట్టారు.

# అసెంబ్లీ నుంచి అలిగి వెళ్లిపోయిన గవర్నర్..

- 2 పేజీ తరువాయి

నుంచి వాకౌట్ చేసినట్లు సమాచారం.

ఈ పరిణామాలపై గవర్నర్ కార్యాలయం మీడియాకు ఓ ప్రకటన విడుదల చేసింది. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం నేపథ్యంలో సభలో జాతీయ గీతాన్ని పాడకుండా ప్రభుత్వం అవమానించిందని లోక్ భవన్ విమర్శించింది. ప్రాథమిక రాజ్యాంగ విధిని విస్మరించిందని, గవర్నర్ ప్రసంగించడానికి వెళ్లిన సమయంలో మైక్‌ను పదేపదే ఆపివేశారని ఆరోపించింది. అసెంబ్లీలో తరచూ జాతీయగీతాన్ని అవమానిస్తుండడాన్ని సహించలేక గవర్నర్ సభలో నుంచి వెళ్లిపోయారని తెలిపింది.

ప్రభుత్వం ఇచ్చిన ప్రసంగ కాపీలో అసత్య, నిరాధారమైన ప్రకటనలు ఉండడంతో ఆ కాపీని చదవడానికి గవర్నర్ నిరాకరించినట్లు పేర్కొంది. రాష్ట్రంలో దళితులపై జరుగుతోన్న దారుణాలు, మహిళలపై లైంగిక హింస వంటి సమస్యల గురించి ప్రసంగ కాపీలో ప్రస్తావించలేదని లోక్‌భవన్ తన ప్రకటనలో ఆరోపించింది.

**సభను అవమానించడమే..: సీఎం స్టాలిన్**

అసెంబ్లీ నుంచి గవర్నర్ ఆర్.ఎన్.రవి వాకౌట్ చేయడంపై సీఎం స్టాలిన్ స్పందిస్తూ.. సభా సాంప్రదాయాన్ని, నైతికతను గవర్నర్ ఉల్లంఘించారని విమర్శించారు. ప్రభుత్వం రూపొందించే ప్రసంగ కాపీలో గవర్నర్ అభిప్రాయాలను చేర్చాలన్న నిబంధన ఎక్కడా లేదని స్టాలిన్ గుర్తుచేశారు. గవర్నర్ ఆర్.ఎన్.రవి ఉద్దేశపూర్వకంగానే సభను అవమానించడానికి ఇలాంటి పనులు చేస్తున్నారని సీఎం ఎం.కే.స్టాలిన్ మండిపడ్డారు.

# ఇకపై నితిన్ నబినే నా బాస్.. నేను కార్యకర్తను మాత్రమే

బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబిన్ (46) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీ చరిత్రలోనే అత్యంత పిన్న వయసులో ఈ పదవిని చేపట్టిన నేతగా ఆయన రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టినీ ఆకర్షించాయి. "ఇకపై పార్టీ వ్యవహారాల్లో నితిన్ నబిన్ నా బాస్, నేను ఒక సాధారణ కార్యకర్తను మాత్రమే" అని మోదీ పేర్కొన్నారు. మంగళవారం ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో జరిగిన 'సంఘటన్ పర్వ్' కార్యక్రమంలో నితిన్ నబిన్ ఎన్నికను అధికారికంగా ప్రకటించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, మాజీ అధ్యక్షుడు జేపీ నడ్డా.. నూతన అధ్యక్షుడిని సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. పార్టీ రాజ్యాంగానికి అనుగుణంగా ప్రజాస్వామ్యబద్ధంగా సంస్థాగత ఎన్నికలు జరిగాయని తెలిపారు. "ప్రభుత్వ అధినేతగా నాకు ఎంత అనుభవం ఉన్నా, అన్నింటికంటే ముందు నేను బీజేపీ కార్యకర్తను. ఈ విషయంలో గర్వపడతాను" అని మోదీ అన్నారు. "వికసిత భారత్ నిర్మాణానికి రానున్న 25 ఏళ్లు చాలా కీలకం. ఈ ముఖ్యమైన సమయంలో నితిన్ నబిన్ పార్టీని ముందుకు నడిపిస్తారు. ఆయన ఒక మిలీనియల్ (జనరేషన్ వై... జెన్ జెడ్ కు ముందు తరం), యువ శక్తితో పాటు సంస్థాగత అనుభవం కూడా ఉంది" అని ప్రధాని ప్రశంసించారు. అటల్ జీ, అద్వానీజీ నుంచి జేపీ నడ్డా వరకు పార్టీ అధ్యక్షులుగా చేసిన సేవలను మోదీ గుర్తు చేసుకున్నారు. నాయకులు మారినా పార్టీ సిద్ధాంతాలు, దిశ మారవని స్పష్టం చేశారు. అనంతరం మాజీ అధ్యక్షుడు జేపీ నడ్డా మాట్లాడుతూ.. క్షేత్రస్థాయి నుంచి వచ్చిన యువకుడైన నితిన్ నబిన్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టడం చరిత్రాత్మకమని అన్నారు. పార్టీకి మార్గనిర్దేశం చేసిన ప్రధాని మోదీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కేవలం ఒక్కరే నామినేషన్ వేయడంతో బీజేపీ జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల ఎలక్టోరల్ కాలేజ్ నితిన్ నబిన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

# మీవల్లే పోలీసులపై నమ్మకం పెరిగింది..

- 2 పేజీ తరువాయి

బాధ్యతగా వ్యవహరించిన తీరును మంత్రి కొనియాడారు. ఈ సందర్భంగా జయశాంతి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. జయశాంతి వంటి వారి నిబద్ధత వల్ల పోలీసు శాఖపై ప్రజల్లో మరింత గౌరవం, నమ్మకం పెరుగుతాయని మంత్రి అనిత అన్నారు. జయశాంతి చూపిన స్ఫూర్తి ప్రశంసనీయమని పేర్కొన్నారు. హోంమంత్రిని కలిసేందుకు జయశాంతి ఆసక్తి చూపగా, త్వరలోనే తప్పకుండా కలుద్దామని అనిత హామీ ఇచ్చారు. ఈ విషయంపై మంత్రి అనిత ఎక్స్ వేదికగా ప్రత్యేకంగా పోస్టు పెట్టారు. పోలీసుల గౌరవాన్ని పెంచిన జయశాంతిని సోషల్ మీడియాలో అభినందించిన ప్రతిఒక్కరికీ పోలీస్ శాఖ తరఫున ధన్యవాదాలు తెలిపారు.

# వైఎస్ వివేకా హత్య కేసు.. సుప్రీంకోర్టులో కీలక పరిణామం

- 2 పేజీ తరువాయి

సవాల్ చేస్తూ ఆయన కుమార్తె సునీతా రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ ఎం.ఎం.సుందరేశ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈరోజు విచారణ చేపట్టింది. సునీత తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టు సూచనల మేరకు ట్రయల్ కోర్టును ఆశ్రయించినప్పటికీ, తమ పిటిషన్‌లో ప్రస్తావించిన కీలక అంశాలను పూర్తిగా పరిగణలోకి తీసుకోలేదని ఆయన తెలిపారు. పిటిషన్‌లో లేని అంశాల ఆధారంగా పరిమిత స్థాయిలో మాత్రమే పాక్షిక దర్యాప్తుకు అనుమతిచ్చారని, ఇది న్యాయసమ్మతం కాదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ధర్మాసనం స్పందిస్తూ, కేసులో ఇంకా దర్యాప్తు అవసరమా అనే విషయంపై సీబీఐ స్పష్టత ఇవ్వాలని కోరింది. దీనిపై సీబీఐ తరఫు న్యాయవాది స్పందిస్తూ, దర్యాప్తు అధికారితో చర్చించి పూర్తి వివరాలు సమర్పించేందుకు రెండు వారాల గడువు కావాలని తెలిపారు. దీంతో తదుపరి విచారణను ఫిబ్రవరి 5కు సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

## 120 బంతుల్లో 74 డాట్ బాల్స్.. RCB జట్టులో
# అదరగొడుతున్న లేడీ హేజల్ వుడ్







**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టులో జోష్ హేజల్ వుడ్ ఎలాంటి బౌలింగ్ తో ఆకట్టుకున్నాడో తెలిసిందే. పిచ్ తో సంబంధం లేకుండా ఎలాంటి స్టార్ బ్యాటర్ అయినా ఈ ఆసీస్ బౌలర్ కంట్రోల్ చేయగలడు. స్వింగ్, బౌన్స్ తో పాటు లైన్ అండ్ లెంగ్త్ తో దడ పుట్టే బంతులను వేస్తాడు. గత సీజన్ ఐపీఎల్ లో హేజల్ వుడ్ పవర్ ప్లే బౌలింగ్ చూస్తే షాక్ అవ్వాల్సిందే. బ్యాటర్లు రెచ్చిపోయే పవర్ ప్లే లో.. హేజాల్ వుడ్ తన వైవిధ్యమైన బంతులతో డాట్ బాల్స్ వేసేవాడు. డాట్ బాల్స్ వేయడంలో ఈ ఆసీస్ పేసర్ తనకు తానే సాటి. మహిళా ప్రీమియర్ లీగ్ లో కూడా ఒక పేసర్ హేజాల్ వుడ్ ను గుర్తు చేస్తుంది. డబ్ల్యూపీఎల్ నాలుగో సీజన్లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) అమ్మాయిలు రప్ఫాడిస్తున్నారు. ఆడిన ఐదు మ్యాచ్ల్లోనూ గెలిచి అందరికంటే ముందే ప్లేఆఫ్స్ బెర్తు ఖరారు చేసుకున్నారు. ఈ సీజన్ లో ఆర్సీబీ విజయాల్లో ఇంగ్లాండ్ ఫాస్ట్ బౌలర్ లారెన్ బెల్ తన బౌలింగ్ తో విజయాల్లో కీలక పాత్ర పోషిస్తూ వచ్చింది. ఆడిన మ్యాచ్ ల్లో పొదుపుగా బౌలింగ్ చేసింది. 5 మ్యాచ్ ల్లో 9 వికెట్లు పడగొట్టిన బెల్.. ఓవరాల్ గా 120 బంతుల్లో ఏకంగా 74 డాట్ బాల్స్ వేసి ఆశ్చర్యపరిచింది. ఆడిన 5 మ్యాచ్ ల్లో నాలుగు ఓవర్ల కోటా వేసిన ఈ ఇంగ్లాండ్ పేసర్ ఒక్క మ్యాచ్ లో కూడా 30 పరుగులు ఇవ్వకపోవడం విశేషం.

తొలి మ్యాచ్ ల్లో నాలుగు ఓవర్లలో కేవలం 14 పరుగులే ఇచ్చి ఒక వికెట్ పడగొట్టింది. రెండు మ్యాచ్ లో నాలుగు ఓవర్లలో 16 పరుగులే ఇచ్చి ఒక వికెట్ తీసుకుంది. మూడో మ్యాచ్ ల్లో 29 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు.. నాలుగో మ్యాచ్ లో 26 పరుగులు ఇచ్చి మూడు వికెట్లను తన ఖాతాలో వేసుకుంది. తాజాగా సోమవారం (జనవరి 19) గుజరాత్ జెయింట్స్ పై నాలుగు ఓవర్లలో 24 పరుగులు ఇచ్చి వికెట్ తీసుకుంది. పవర్ ప్లే లో లారెన్ బెల్ ప్లేయర్లను కట్టడి చేయడంతో ఆర్సీబీ జట్టుకు పట్టు లభిస్తోంది. బెల్ బౌలింగ్ ను పొగుడుతూ ఫ్యాన్స్ లారెన్ బెల్ నుఆర్సీబీ మెన్స్ జట్టులోని జోష్ హేజాల్ వుడ్ తో పోలుస్తున్నారు. ఆర్సీబీ మహిళా జట్టులో కూడా ఒక హేజల్ వుడ్ ఉందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**ప్లే ఆఫ్స్ కు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు:**

సోమవారం (జనవరి 19) జరిగిన మ్యాచ్లో ఆర్సీబీ 61 రన్స్ తేడాతో గుజరాత్ జెయింట్స్ను ఓడించింది. మొదట బ్యాటింగ్కు దిగిన బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 178/6 స్కోరు చేసింది. యంగ్ సెన్సేషన్ గౌతమి నాయక్ (55 బాల్స్లో 7 ఫోర్లు, 1 సిక్స్తో 73) మెరుపు ఇన్నింగ్స్తో చెలరేగి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. రిచా ఘోశ్ (27), కెప్టెన్ స్మృతి మంధాన (26) కూడా రాణించారు. గుజరాత్ బౌలర్లలో కాశ్మీ గౌతమ్, గార్డ్నర్ చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం ఛేజింగ్లో గుజరాత్ 20 ఓవర్లలో 117/8 స్కోరు మాత్రమే చేసి ఓడింది. కెప్టెన్ యాష్లే గార్డ్నర్ (43 బాల్స్లో 5 ఫోర్లు, 1 సిక్స్తో 54) తప్ప మిగతా బ్యాటర్లు ఫెయిలయ్యారు. సయాలీ సత్ఘారే (3/21) మూడు వికెట్లతో దెబ్బకొట్టింది. గౌతమి నాయక్కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది.

# కిషాన్ ఇన్.. అర్షదీప్ ఔట్: తొలి టీ20కి ఆసక్తికరంగా టీమిండియా ప్లేయింగ్ 11







**హైదరాబాద్ పెన్ పవర్:** న్యూజిలాండ్ తో వన్డే సిరీస్ చేజార్చుకున్న టీమిండియా.. టీ20 సిరీస్ కోసం సిద్ధమవుతోంది. 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ లో భాగంగా తొలి టీ20 బుధవారం (జనవరి 21) నాగ్పూర్ వేదికగా విదర్భ క్రికెట్ అసోసియేషన్ లో జరగనుంది. వరల్డ్ కప్ స్వదేశంలో జరగనుండడంతో ఈ 5 టీ20 మ్యాచ్ లను ఇండియా ప్రాక్టీస్ గా ఉపయోగించుకోవాలని చూస్తుంది. సూర్య కుమార్ యాదవ్ కెప్టెన్సీలోని టీమిండియా అన్ని విభాగాల్లో పటిష్టంగా కనిపిస్తుంది. మ్యాచ్ సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభం కానుంది. తొలి టీ20 మ్యాచ్ లో ఇండియా ప్లేయింగ్ 11 ఎలా ఉండబోతుందో ఇప్పుడు చూద్దాం. అభిషేక్ శర్మతో పాటు సంజు శాంసన్ ఇన్నింగ్స్ ను ఆరంభించనున్నారు. బ్యాకప్ వికెట్ కీపర్ ఇషాన్ కిషాన్ మూడో స్థానంలో ఆడే అవకాశం ఉంది. వరల్డ్ కప్ కు కిషాన్ సెలక్ట్ అయ్యాడు. మరోవైపు శ్రేయాస్ కేవలం న్యూజిలాండ్ టీ20 సిరీస్ కు మాత్రమే ఎంపికయ్యాడు. ఈ కారణంగా గాయపడిన తిలక్ వర్మ స్థానంలో జట్టులో వచ్చిన శ్రేయాస్ అయ్యర్ కు ప్లేయింగ్ 11లో చోటు దక్కే అవకాశాలు లేవు. వరల్డ్ కప్ స్క్వాడ్ లో ఉన్న కిషాన్ కు ఛాన్స్ ఇవ్వనున్నట్టు సమాచారం. నాలుగో స్థానంలో కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ బ్యాటింగ్ కు వస్తాడు. ఐదో స్థానంలో ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య స్థానానికి ఎలాంటి ఢోఖా లేదు.ఆరో స్థానంలో రింకూ సింగ్ లేదా శివమ్ దూబేలలో ఒకరు జట్టులోకి రానున్నారు. దూబే ఆల్ రౌండర్ కావడంతో ఛాన్స్ లభించే అవకాశం ఉంది. ఏడో స్థానంలో వైస్ కెప్టెన్ అక్షర్ పటేల్ స్థానం పక్కా. ఎనిమిదో స్థానంలో హర్షిత్ రానాకు ఛాన్స్ దక్కొచ్చు. ఇటీవలే న్యూజిలాండ్ తో జరిగిన వన్డే సిరీస్ లో హర్షిత్ బౌలింగ్ తో పాటు బ్యాటింగ్ లోనూ అదరగొట్టాడు. దీంతో జట్టు యాజమాన్యం రానా వైపే మొగ్గు చూపుతున్నట్టు సమాచారం. స్పెషలిస్ట్ స్పిన్నర్లుగా కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి స్థానాలు కన్ఫర్మ్ అయిపోయాయి. ఫాస్ట్ బౌలర్ గా జస్ప్రీత్ బుమ్రా జట్టులో కొనసాగుతాడు. తొలి టీ20కి రింకూ సింగ్, అర్షదీప్ సింగ్, ఇషాన్ కిషాన్,రవి బిష్ణోయ్ బెంచ్ కు పరిమితమయ్యే అవకాశాలు ఉన్నాయి.

**న్యూజిలాండ్ తో తొలి టీ20కి ఇండియా ప్లేయింగ్ 11 (అంచనా)**

అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషాన్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), జస్ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్

# ఇండియాలో వరల్డ్ కప్ ఆడం.. ఐసీసీ ఒత్తిడికి ఆలోచన మార్చుకోము: బంగ్లాదేశ్ స్పోర్ట్స్ అడ్వైజర్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియా, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న 2026 ఐసీసీ టీ20 వరల్డ్ కప్ లో బంగ్లాదేశ్ ఆడే సూచనలు కనిపించడం లేదు. భద్రతా కారణాలు చూపిస్తూ ఇండియాలో అడుగు పెట్టమని ఇప్పటికే బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఐసీసీకి చాలా సార్లు చెప్పింది. అయితే ఐసీసీ బంగ్లాదేశ్ కు మరోసారి ఆలోచించుకోమని అవకాశం ఇచ్చింది. బుధవారం (జనవరి 21) లోపు తమ సమాధానాన్ని చెప్పాల్సిందిగా డెడ్ లైన్ విధించింది. ఈ డెడ్ లైన్ విధించిన మాత్రానా బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు నిర్ణయంలో ఎలాంటి మార్పు ఉండదని బంగ్లాదేశ్ క్రీడా సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ మంగళవారం (జనవరి 20) ఖరాఖండిగా చెప్పారు.

వరల్డ్ కప్ లో తమ స్థానాన్ని వేరే జట్టుతో రీప్లేస్ చేస్తారనే బెదిరింపు ఉన్నప్పటికీ బంగ్లాదేశ్ జట్టు ఇండియాకు వచ్చి క్రికెట్ ఆడమని నజ్రుల్ స్పష్టంగా చెప్పారు. నజ్రుల్ విలేకరులతో మాట్లాడుతూ.."భారత క్రికెట్ బోర్డు ఒత్తిడికి ఐసీసీకి తలొంచి మాపై ఒత్తిడి తీసుకు రావడానికి ప్రయత్నిస్తుంది. షరతులు విధించడం ద్వారా మాపై ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నిస్తే మేము ఆ షరతులను అంగీకరించము". అని నజ్రుల్ అన్నారు. ఐసీసీ విధించిన గడువుకు ఇంకా ఒక్క రోజు మాత్రమే ఉండడంతో నజ్రుల్ తమ నిర్ణయాన్ని ఖరాఖండిగా చెప్పుకొచ్చాడు.

ఒకవేళ ఇండియా రావడానికి బంగ్లాదేశ్ నిరాకరిస్తే టోర్నమెంట్ నుంచి తొలగించబడుతుంది. బంగ్లాదేశ్ స్థానంలో మరో జట్టు వరల్డ్ కప్ ఆడుతుంది. ర్యాంకింగ్స్ ప్రకారం స్కాట్లాండ్ జట్టు బంగ్లాదేశ్ స్థానంలో ఆడనుంది. భద్రతా సమస్యల వల్లే ఇండియాలో పర్యటించేందుకు తాము వెనకడుగు వేస్తున్నామని బంగ్లాదేశ్ బోర్డు ఇప్పటికే చాలాసార్లు తమ నిర్ణయాన్ని వెల్లడించింది. సాధ్యమైన పరిష్కారం కోసం మరోసారి ఐసీసీతో చర్చలు జరుపుతామని తెలిపింది. ఒక పక్క ఐసీసీ బంగ్లాదేశ్ భద్రతకు హామీ ఇచ్చినా ఆ దేశ క్రికెట్ బోర్డు ఇండియా రావడానికి సిద్ధంగా లేదు.టీ20 వరల్డ్ కప్ షెడ్యూల్ ప్రకారం ఇండియాలో బంగ్లాదేశ్ మొత్తం నాలుగు లీగ్ మ్యాచ్లు ఆడనుంది. మూడు కోల్కతాలో ఒకటి ముంబైలో జరగనుంది. ఫిబ్రవరి 7న వెస్టిండీస్, ఫిబ్రవరి 9న ఇటలీ, ఫిబ్రవరి 14న ఇంగ్లాండ్ తో కోల్కతాలో మ్యాచ్ లు ఆడనుంది. ఫిబ్రవరి 17న ముంబైలో నేపాల్ తో మ్యాచ్ ఆడాల్సి ఉంది.

# నాకు ఎలాంటి లిమిట్స్ లేవు.. ఐటెం సాంగ్స్ కు రెడీ!







సోషల్ మీడియా వాడకం పెరిగిన తర్వాత ఎవరికి నచ్చింది వాళ్లు రాసేసుకుంటున్నారు. ఎదుటి వారు రాసిన దాంట్లో ఎంత నిజముందనేది కూడా పట్టించుకోకుండా ఆ వార్తలను ప్రచారం చేస్తుంటారు మరికొందరు. ఇలానే రూమర్లు మొదలవుతాయి. అయితే ఈ రూమర్లు పబ్లిక్ లైఫ్ లో ఉండే సెలబ్రిటీలపై ఎక్కువగా వస్తుంటాయనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.

**మైసా షూటింగ్ లో రష్మిక బిజీ**

నేషనల్ క్రష్ రష్మిక మందన్నాపై కూడా ఇలాంటి వార్తలెన్నో వచ్చాయి. ఛలో సినిమాతో టాలీవుడ్ కు హీరోయిన్ గా పరిచయమైన రష్మిక చాలా తక్కువ టైమ్ లోనే అగ్ర హీరోలందరి సరసన నటించి స్టార్ హీరోయిన్ గా ఎదిగారు. గతేడాది కుబేర, ది గర్ల్ఫ్రెండ్ సినిమాలతో ప్రేక్షకుల్ని విపరీతంగా మెప్పించిన రష్మిక ప్రస్తుతం మైసా అనే సినిమాతో బిజీగా ఉన్నారు.

**అప్పట్నుంచి ఒకేలా పని చేస్తున్నా**

అయితే రష్మిక ఎంత బిజీగా ఉన్నా ఫ్యాన్స్ తో మాత్రం రెగ్యులర్ గా టచ్ లోనే ఉంటారు. రీసెంట్ గా ఓ చిట్ చాట్ లో ఫ్యాన్స్ ప్రశ్నలకు సమాధానాలిస్తూ పలు ఇంట్రెస్టింగ్ విషయాలను చెప్పారు రష్మిక. తాను 2016 నుంచి ఇప్పటివరకు ఒకేలా పని చేస్తున్నానని, అన్ని భాషల్లో, అన్ని రకాల జానర్ల సినిమాల్లోనూ యాక్ట్ చేయాలనేదే తన కోరిక అని రష్మిక చెప్పుకొచ్చారు.

**డబ్బు కోసమే రూమర్లు క్రియేట్ చేస్తారు**

తనకు భాష పరంగా ఎలాంటి లిమిట్స్ లేవని, తాను నటినని, నటి పని ఆడియన్స్ ను ఎంటర్టైన్ చేయడమేనని, ఒక్కొక్కరికి ఒక్కో తరహా సినిమాలు నచ్చుతుంటాయని, అందుకే అందరినీ మెప్పించడానికి డిఫరెంట్ డిఫరెంట్ సినిమాలు చేయడానికి ట్రై చేస్తుంటానని ఆమె చెప్పారు. ఇక నెగిటివిటీ గురించి మాట్లాడుతూ, కొందరు కావాలని వ్యూస్ తో వచ్చే డబ్బు కోసం రూమర్లు క్రియేట్ చేస్తారని, మొదట్లో అవి విని చాలా బాధ పడ్డానని, తర్వాత వాటిని ఫేస్ చేయాలో నేర్చుకున్నానని, లైఫ్ లో జరిగిన ప్రతీ విషయం నుంచి ఏదొకటి నేర్చుకుంటూ ముందుకెళ్తున్నట్టు రష్మిక చెప్పారు.

**నేనేమీ హీరోని కాదు**

ఇండస్ట్రీలో అందరికంటే ఎక్కువ రెమ్యునరేషన్ తీసుకునే హీరోయిన్ తానేనని వస్తున్న వార్తలపై కూడా రష్మిక రియాక్ట్ అయ్యారు. అందరూ అంటున్నట్టు, అనుకుంటున్నట్టు ఆ వార్త నిజమైతే బావుంటుందని, తాను కూడా దాని కోసమే వెయిట్ చేస్తున్నానని, ఎక్కువ రెమ్యూనరేషన్ తీసుకోవడానికి తానేమీ హీరోని కాదని చెప్పిన రష్మిక, ఐటెం సాంగ్స్ చేయడానికి కూడా తాను సిద్ధమేనని, కానీ ఆ సినిమాలో లీడ్ రోల్ కూడా తానే చేయాలని అప్పుడే స్పెషల్ సాంగ్స్ చేస్తానని రష్మిక చెప్పారు. కాకపోతే ఓ ముగ్గురు డైరెక్టర్లు అడిగితే తాను లీడ్ రోల్ కాకపోయినా సరే వారి సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ చేయడానికి రెడీ అని, కానీ ఆ డైరెక్టర్లు ఎవరనేది మాత్రం తాను చెప్పనని రష్మిక వెల్లడించారు.

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At published at D.No:10-11G-60/1, Flat No.4, Keelapatla Road Cross, Bangalore ByPass Road,Gangavaram MDL,Palamaneru Chittoor Dist, Editor Gantyada Apparao. PRGI Registration No. " APTEL/25/A4274 " e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965